తెలుగు దినపత్రిక
https://aksharagalam.com

# అక్షరగళం

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఎడిటర్:- దయాకర్‌రెడ్డి

సంపుటి: 02 | సంచిక : 332 | గురువారం, ఏప్రిల్ 3, 2025 | పేజీలు: 08 | వెల: 3/-



మెట్రో ప్రయాణికులకు గుడ్‌న్యూస్

సమయాన్ని పొడిగించిన యాజమాన్యం



## సెంట్రల్ వర్సిటీ భూములపై విచారణ

### నేటికి వాయిదా వేసిన హైకోర్టు

### ఎక్కడా చెట్లను నరకవద్దని ఆదేశాలు

హైదరాబాద్,ఏప్రిల్2 : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములపై విచారణను తెలంగాణ హైకోర్టు గురువారానికి వాయిదా వేసింది. ఈ భూముల్లోని చెట్లను గురువారం వరకు కొట్టివేయొద్దని ప్రభుత్వాన్ని ఆదేశించింది. కంచ గచ్చిబౌలి భూ వివాదంపై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. పిటిషనర్ తరఫు సీనియర్ కౌన్సిల్ రవిచంద్.. తన వాదనలు వినిపించారు. జీవో 54ను రద్దు చేయాలని కోరుతూ వాదనలు జరిగాయి. వట ఫౌండేషన్ తరఫున సీనియర్ లాయర్ నిరంజన్ రెడ్డి వాదనలు వినిపించారు. ఆ క్రమంలో నిబంధనలకు విరుద్ధంగా టీజీఐఐసీకి భూములు అప్పగించారని తెలిపారు. ఈ భూములపై వట ఫౌండేషన్,

(మిగతా 2వ పేజీలో)

## రాహుల్ ఆదేశాల మేరకు బిసి కులగణన

### మా రాష్ట్రంలో ఆమోదించిన బిసి బిల్లును ఆమోదించండి

### గుజరాత్‌లో అమలుచేయాలని మేం కోరడం లేదు

### మా డిమాండ్‌కు మీరు మోకాలడ్డవద్దు.. బిసి ధర్నాలో సిఎం రేవంత్



న్యూఢిల్లీ,ఏప్రిల్ 2 : బీసీ బిల్లు ఆలోచనకు స్ఫూర్తి రాహుల్ గాంధీ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. జనగణనలో కులగణన చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారన్నారు. అందుకే బీజేపీ కుట్రపూరితంగా జనగణన వాయిదా వేస్తోందని మండిపడ్డారు. భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీని బీసీల లెక్కలు అడిగారని తెలిపారు. ఎక్కడ అధికారంలోకి వచ్చినా కుల గణన చేస్తామని పాదయాత్రలో రాహుల్ గాంధీ స్పష్టంగా చెప్పారన్నారు. పార్టీ విధానపరమైన

(మిగతా 2వ పేజీలో)



## కామారెడ్డి డిక్లరేషన్ ఏమైంది..?:కిషన్‌రెడ్డి

కామారెడ్డి బీసీ డిక్లరేషన్లో అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో బీసీ రిజర్వేషన్లు పెంచుతామని చెప్పి తర్వాత మరచిపోయారని అన్నారు. ప్రజల నుంచి ముఖ్యంగా బీసీల నుంచి తీవ్రమైన ఒత్తిడి రావడంతో మరో గత్యంతరం లేక 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును శాసనసభలో ఆమోదించారు తప్పితే, బీసీల బాగు కోరి కాదని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. బీసీ సంక్షేమం కోసం ఏడాదికి రూ.20,000 కోట్లు చొప్పున ఐదేళ్లలో లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం రెండు బడ్జెట్‌లలోనూ ఇచ్చిన హామీలను అమలు చేయలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సమగ్ర సర్వేలో బీసీల జనాభా 46 శాతం అని చెబుతున్నప్పుడు మీ మంత్రివర్గంలో 46 శాతం బీసీలు ఉన్నారా అని ప్రశ్నించారు. సగానికి పైగా ఉన్న బీసీలకు మీరిచ్చిన మంత్రి పదవులు రెండంటే రెండేనని, దీనిని బట్టే తెలుస్తుంది బీసీల మీద మీకు ఎంత ప్రేమ ఉందోనని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. నరేంద్ర మోదీ

(మిగతా 2వ పేజీలో)

## లోక్‌సభలో వక్ఫ్‌చట్ట చట్టసవరణ బిల్లు

చట్ట సవరణ ఎవరికీ వ్యతిరేకం కాదు

లేకుంటే పార్లమెంట్ స్థలం కూడావక్ఫ్‌దే అంటారు

కేంద్రమంత్రి కిరణ్ రిజిజు సంచలన వ్యాఖ్యలు



న్యూఢిల్లీ,ఏప్రిల్2 : వక్ఫ్ చట్టంపై వాడీవేడీ చర్చ జరిగింది. లోక్‌సభలో బిల్లుపై పలువురు ఎంపిలు తమ అభిప్రాయాలను తెలియచేశారు. వక్ఫ్ చట్ట సవరణ జరగకుంటే...పార్లమెంట్ భవనం కూడా దాని కిందకు వచ్చేదని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. కేంద్ర ప్రభుత్వం బుధవారం లోక్‌సభ ముందుకు వక్ఫ్ సవరణ బిల్లును తీసుకు వచ్చింది. ఈ బిల్లును సభలో కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ప్రవేశపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పించారు. యూపీఏ హయాంలో ఈ వక్ఫ్ చట్టంలో కీలక మార్పులు చోటు చేసుకున్నాయని ఆయన ఆరోపించారు. 1970 నుండి ఢిల్లీలో జరుగుతున్న ఒక కేసులో పార్లమెంట్ భవనంతో సహా అనేక ఆస్తులు ఉన్నాయన్నారు. ఢిల్లీ వక్ఫ్ బోర్డు వీటిని క్లెయిమ్ చేసింది.. ఈ కేసు ప్రస్తుతం కోర్టులో ఉందని గుర్తు చేశారు. కానీ అప్పుడు యుపిఎ 123 ఆస్తులను డీనోటిఫై చేసి వక్ఫ్ బోర్డుకు ఇచ్చిందని కేంద్ర మంత్రి రిజిజు పేర్కొన్నారు. అయితే

## అమీన్‌పూర్ పిల్లల మృతి కేసును ఛేదించిన పోలీసులు

### వివాహేతర మోజులో పడి పిల్లలు, భర్తను చంపాలని కుట్ర

### పెరుగు అన్నం తినకపోవడంతో బయటపడ్డ భర్త.. విచారణలో విస్తుపోయే నిజాలు

హైదరాబాద్, ఏప్రిల్2 : వివాహేతర సంబంధాల కోసమే ఎంతకైనా తెగిస్తున్నారు. కట్టుకున్న భర్త, కన్న పిల్లలను సైతం చంపటానికి వెనుకాడటం లేదు. ఈ నేపథ్యంలోనే అమీన్‌పూర్ పిల్లల మృతి కేసును పోలీసులు చేధించారు. ముగ్గురు పిల్లల మృతి కేసులో తల్లే విలన్ అని గుర్తించారు. విషం పెట్టి కడుపున పుట్టిన ముగ్గురు పిల్లలను తల్లే పాశవికంగా అంతమొందించినట్లు తేల్చారు. వివాహేతర సంబంధం మోజులో ముగ్గురు పిల్లలను హత్య చేసిందని నిర్ధారించారు. గత నెల 27న పిల్లలకు పెరుగన్నంలో విషం పెట్టిందని.. తాను కూడా భోజనం చేసి అస్వస్థతకు గురైనట్టు నాటకం ఆడిందని పోలీసులు తేల్చారు. విచారణలో నిజం బయటపడటంతో తల్లి రజితను అరెస్ట్ చేశారు. భర్తను కూడా చంపాలని ఆమె డిసైడయ్యింది. అయితే అతను పెరుగన్నం తినకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. హైదరాబాద్ శివారు అమీన్‌పూర్‌లో

(మిగతా 2వ పేజీలో)







## ఉద్రిక్తంగా హెచ్‌సీయూ

విద్యార్థులను చితకబాదిన పోలీసులు

## తెలుగు రాష్ట్రాల్లో ఎండల తీవ్రత

::: క్రమంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు





## స్పీకర్ చర్యలు తీసుకోకున్నా చేతులు కట్టుకొని చూస్తుండాలా?: సుప్రీంకోర్టు

## బందిపోట్లలా కాంగ్రెస్ సర్కారు తీరు!: కేసీఆర్



జేబులు నింపుకొనేందుకు సీఎం, మంత్రుల పోటీ: కేసీఆర్ ఫైర్

# బందిపోట్లలా కాంగ్రెస్ సర్కారు తీరు!: కేసీఆర్

## జేబులు నింపు కొనేందుకు సీఎం, మంత్రుల పోటీ: కేసీఆర్ ఫైర్



హైదరాబాద్: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) భూముల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తీరు బందిపోట్లను తలపిస్తోందని బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు వ్యాఖ్యానించారు. వందలాది బుల్డో జర్లను రంగంలోకి దించి యూనివర్సిటీ భూమిలో విధ్వంసానికి పాల్పడటం రేవంత్ మనస్తత్వానికి అద్దంపడుతోందని విమర్శించారు. ఇతర అంశాల్లోనూ రేవంత్ దూకుడు ఇదే తరహాలో ఉండటాన్ని ప్రజలు తప్పు పడుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పతనం దిశగా వేగంగా పయనిస్తోందని, దానిని ఎవరూ రక్షించలేరని కేసీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వచ్చేది లేదని తెలుసుకునే సీఎంతోపాటు మంత్రులు వీలైనంత త్వరగా సొంత జేబులు నింపుకొనేందుకు పోటీ పడుతున్నారని ఆరోపించారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వ పతనానికి దారితీస్తుందని చెప్పారు. బుధవారం ఎర్రవల్లి నివాసంలో ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాలకు చెందిన బీఆర్ఎస్ ముఖ్య నేతలతో కేసీఆర్ భేటీ అయ్యారు. ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లు, దేశ, రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జరిగిన ఈ భేటీలో పలు కీలక అంశాలు ప్రస్తావనకు వచ్చినట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు, మాజీ మంత్రులు హరీశ్‌రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి సహా 20కిపైగా మంది ముఖ్య నాయకులు పాల్గొన్నట్టు వెల్లడించాయి.


# లోక్‌సభలో వక్ఫ్‌చట్ట చట్టసవరణ బిల్లు

ఈ వక్ఫ్ సవరణ బిల్లు ఈ రోజు లోక్‌సభలో ప్రవేశపెట్టకుంటే.. పార్లమెంట్ భూమి సైతం వక్ఫ్ ఆస్తి అనే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వక్ఫ్ చట్టంలోని పలు క్రూరంగా పరిగణించే అంశాలను తమ ప్రభుత్వం తొలగించిందన్నారు. అంతేకాకుండా.. దక్షిణ భారతంలోని పలు రాష్ట్రాలు తమిళనాడు, కర్ణాటకలోని పలు దేవాలయాలతోపాటు హర్యానాలోని వివిధ గురుద్వార్‌లను ముస్లిం సమాజం వక్ఫ్ భూమిగా క్లయిమ్ చేసిందని రిజిజు ఈ సందర్భంగా వివరించారు. అయితే తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయకూడదంటూ.. ప్రతిపక్షాలకు కేంద్ర మంత్రి రిజిజు చురకలంటించారు. ఈ అంశాన్ని రాజకీయం చేయడానికి ప్రతిపక్షాలు నడుం బిగించాయని మండిపడ్డారు. ఈ బిల్లుపై అన్ని వర్గాల అభిప్రాయాలు తీసుకున్నామని ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ బిల్లును తీసుకురాకపోతే.. పార్లమెంట్ భూమిని కూడా వక్ఫ్ ఆస్తిగా చెబుతారని అన్నారు. బిల్లు గురించి విపక్షాలు అసత్య ప్రచారం చేశాయి. అందులోని అంశాలను లేవనెత్తి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయి. 1954లో తొలిసారి వక్ఫ్ చట్టం అమల్లోకి వచ్చింది. అది అప్రజాస్వామికం అని ఆనాడు ఎవరూ చెప్పలేదు. పార్లమెంట్ ఉభయ సభ్యులతో కూడిన జేపీసీకి అభినందనలు. మొత్తం 284 ప్రతినిధులు, 25 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల వక్ఫ్ బోర్డులు జేపీసీలో తమ వాదనలు వినిపించాయి. మేం బిల్లులో కొన్ని సానుకూల మార్పులు చేస్తే.. మమ్మల్ని ఎందుకు ప్రశ్నిస్తున్నారు. ఈ బిల్లు తీసుకుని రాకపోతే.. కొందరు పార్లమెంట్ భవనాన్ని కూడా వక్ఫ్ ఆస్తిగా పేర్కొంటారని సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే ఈ స్పందనకు గతంలో ఏఐయూడీఎఫ్ చీఫ్ బద్రుద్దీన్ అజ్మల్ చేసిన వ్యాఖ్యలు కారణం. దేశ రాజధానిలోని పార్లమెంట్ భవనం, దాని పరిసర ప్రాంతాలు వక్ఫ్ ఆస్తికి సంబంధించినవని అజ్మల్ అప్పట్లో వాదించారు. వక్ఫ్ బిల్లు ముస్లిం సమాజానికి చెందిన మత విశ్వాసాలకు ఎలాంటి ఆటంకం కలిగించదు. ఇది కేవలం ఆస్తుల నిర్వహణకు సంబంధించిన విషయం మాత్రమే. ఈ బిల్లుకు మద్దతిచ్చేవారు, వ్యతిరేకించే వారు ఎప్పటికీ గుర్తుండిపోతారు. పేద ముస్లింలకు వక్ఫ్ ఆస్తులను ఉపయోగించాలి. వారిని అలా వదిలేయకూడదు. వారి ఉన్నతి కోసం మోదీ ప్రభుత్వం ఏవైనా చర్యలు తీసుకుంటే ఎందుకు వ్యతిరేకిస్తున్నారని అన్నారు. ముస్లిం ప్రతినిధులు ఆ బిల్లును ఆహ్వానించారు. వీలైనంత త్వరగా దీనికి ఆమోదం లభించాలని ఆ వర్గంలోని పేదలు కోరుకుంటున్నారు. అలాగే రిజిస్టర్ చేసిన ఆస్తి విషయంలో ఎవరూ జోక్యం చేసుకోరు. ప్రభుత్వం తీసుకువచ్చిన సంస్కరణలతో ముస్లిం మహిళలు, పిల్లలకు వారి హక్కులు దక్కుతాయి. ప్రభుత్వ భూమి విషయంలో వివాదం తలెత్తితే కలెక్టర్ కంటే పైస్థాయి వ్యక్తి తీర్పు ఇవ్వాలంటూ జేపీసీ చేసిన ప్రతిపాదనను మేం అంగీకరించాం అని



రిజిజు స్పష్టత ఇచ్చారు. మరోవైపు విపక్షాలు దీనిని వ్యతిరేకిస్తున్నాయి. ఈ బిల్లుకు వ్యతిరేకంగా కోల్‌కతాలో మార్చ్ జరిగింది. ఇక ఈ వక్ఫ్ బోర్డు విషయంతో తాము క్లియర్‌గా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. ఆ క్రమంలో కేంద్ర, రాష్ట్ర వక్ఫ్ బోర్డ్‌లలో ఇద్దరు ముస్లిమేతర వ్యక్తులు ఉండాలని నిర్ణయించామన్నారు. అలాగే ఈ వక్ఫ్ బోర్డులల్లో ముస్లిం మహిళలకు చోటు- ఉండడం లేదని తెలిపారు. దీంతో ఈ బోర్డుల్లో ఇద్దరు ముస్లిం మహిళలకు స్థానం కల్పిస్తామన్నారు. మరోవైపు బిహార్ అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాదిలో జరగనున్నాయని.. ఆ రాష్ట్రంలో 17 శాతం మైనార్టీల ఓట్లు- ఉన్నాయి. అందుకోసమే ఈ బిల్లును తీసుకు వస్తున్నారంటూ ప్రతిపక్షాలు ఆరోపణ చేస్తున్నాయి. అంతకు ముందు కాంగ్రెస్ పార్టీ సభ్యులు గౌరవ్ గోగోయ్ మాట్లాడుతూ.. ఈ బిల్లుపై తప్పు దొవ పట్టించే ప్రయత్నాన్ని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు చేస్తున్నారంటూ మండిపడ్డారు. అంతేకాకుండా.. ఈ బిల్లు సవరణలు సమర్పించడానికి ఒక ఏడాది ముందు, 2023లో జరిగిన పార్లమెంటరీ కమిటీ-నాలుగు సమావేశాలు జరిగాయని.. వాటిలో దేనిలోనూ మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఈ బిల్లును ఎందుకు ప్రస్తావించలేదని కేంద్ర ప్రభుత్వాన్ని రంజన్ గొగోయ్ సూటిగా ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు పై విధంగా స్పందించారు.

# స్పీకర్ చర్యలు తీసుకోకున్నా చేతులు కట్టుకొని చూస్తుండాలా?: సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ: 'ఓ పార్టీ గుర్తుపై గెలిచి మరో పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాల్సిన స్పీకర్ చర్యలు తీసుకోకపోతే మేం (కోర్టులు) చేతులు కట్టుకొని కూర్చోవాలా?' అంటూ సుప్రీంకోర్టు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌ను ఉద్దేశించి ఘాటు వ్యాఖ్యలు చేసింది. ఈ కేసు తమ ముందుకు వచ్చే దాకా పార్టీ మారిన ఎమ్మె ల్యేలకు స్పీకర్ ఎందుకు నోటీ సులు జారీ చేయలేదని ప్రశ్నించింది. తొలి నోటీసు ఇచ్చేందుకు స్పీకర్‌కు 11 నెలలు ఎందుకు పట్టిందని నిలదీసింది. 'ఒకవేళ కేసు మా ముందుకు రాకపోయి ఉండి ఉంటే మీరు (స్పీకర్) నాలుగేళ్లు కాలయాపన చేసేవాళ్లేమో?' అంటూ చురకలు అంటించింది. కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావ్, దానం నాగేందర్‌లపై ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కేపీ వివేకానంద్ దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ఎల్పీ)తోపాటు మిగిలిన ఏడుగురు ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఎం.సంజయ్‌కుమార్, కాలె యాదయ్య, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, ప్రకాశ్‌గౌడ్, గూడెం మహిపాల్‌రెడ్డి, అరికెపూడి గాంధీలపై దాఖలైన రిట్ పిటిషన్‌పై జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జి మసీలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టింది. ఎస్ఎల్పీపై సీనియర్ న్యాయవాది ఆర్యమా సుందరం, రిట్ పిటిషన్‌పై దామ శేషాద్రి నాయుడు, పి.మోహిత్‌రావు వాదనలు వినిపించగా స్పీకర్ కార్యాలయం తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ, అభిషేక్ మనుసింఘ్వీ వాదించారు.

### స్పీకర్ స్వతంత్రుడు...

తొలుత ముకుల్ రోహత్గీ వాదనలు వినిపిస్తూ 'స్పీకర్ స్వతంత్రుడు, కోర్టులు ఆదేశాలు ఇవ్వజాలదు. స్పీకర్‌కు రాజ్యాంగం కల్పించిన విశేషాధికారాలను కోర్టులు హరించలేవు. స్పీకర్ నిర్ణయం తీసుకున్న తర్వాతే న్యాయ సమీక్షకు అవకాశం ఉంటుంది. సుప్రీంకోర్టుకు హైకోర్టులపై నియంత్రణ అధికారం లేదు. స్పీకర్ తన విధానాలకు స్వతంత్రుడు. కాబట్టి కోర్టు ఆదేశాలు ఇవ్వజాలదు' అని పేర్కొన్నారు. ఈ వాదనలను ధర్మాసనం తోసిపుచ్చింది. ఇది రాజ్యాంగ తీర్పులకు వ్యతిరేకమని వ్యాఖ్యానించింది. సరైన సమయంలో నిర్ణయం తీసుకోవాలని తాము స్పీకర్‌కు చెప్పలేమా? అంటూ ముకుల్ రోహత్గీని జస్టిస్ బీఆర్ గవాయ్ ప్రశ్నించారు. 'మేం అలా చేయకపోతే రాజ్యాంగ నిబంధనలను నిరాశ పరిచినవారమవుతాం. 2, 3, 4 ఏళ్లు నిర్ణయం తీసుకోకపోయినా ఆర్టికల్ 226 కింద ఆదేశాలు జారీ చేయడానికి కోర్టుకు అధికారం లేదని మీరెలా అంటారు?' అని ధర్మాసనం ప్రశ్నించింది. అనర్హత పిటిషన్లను నిర్దిష్ట కాలపరిమితిలో నిర్ణయించాలని తాము స్పీకర్‌కు ఆదేశాలు జారీ చేయవచ్చని ధర్మాసనం స్పష్టం చేసింది. దీనిపై రోహత్గీ స్పందిస్తూ ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని స్పీకర్‌కు ఫిర్యాదు చేసిన వారంలోనే హైకోర్టులో పిటిషనర్లు పిటిషన్ వేశారన్నారు. ఒకదాని తర్వాత మరొక రిట్ పిటిషన్లు వేస్తూ వచ్చారని.. కనీసం స్పీకర్‌కు ఫిర్యాదును పరిశీలించే అవకాశం కూడా లేకుండా పిటిషన్లు వేశారని తెలిపారు.

### చర్యలకు ఉపక్రమించొచ్చు

ముకుల్ రోహత్గీ వాదనలపై ధర్మాసనం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. 'న్యాయస్థానాలు రాజ్యాంగ పరిరక్షకులుగా వ్యవహరిస్తాయి. 11 నెలలుగా స్పీకర్ ఫిరాయింపులపై స్పందించలేదు. మేం జోక్యం చేసుకున్న తర్వాతే కదా వాళ్లకు మీరు నోటీసులు ఇచ్చింది. మేం స్పందించకపోతే ఇలాగే మరో నాలుగేళ్లు వేచి చూసేవాళ్లేమో?, స్పీకర్ జోక్యం చేసుకోకుంటే మేం ఇలాగే చేతులు కట్టుకొని కూర్చోవాలా? ఇది ప్రజాస్వామ్యాన్ని అవమానపరిచనట్లే. రాజ్యాంగ సంరక్షకుడిగా వ్యవహరించాల్సిన బాధ్యత మాపై ఉంది. 'సింగిల్ బెంచ్ కేవలం స్పీకర్‌ను నాలుగు వారాల్లో షెడ్యూల్‌ను నిర్ణయించాలని మాత్రమే అడిగింది. అలాంటప్పుడు అందులో జోక్యం చేసుకోవడానికి ఎటువంటి కారణం లేదు. కానీ రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 ప్రకారం సుప్రీంకోర్టు ఆదేశాలు, అభ్యర్థనలను రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తి అయినా పాటించనప్పుడు.. వారిపై చర్యలు తీసుకొనే అధికారం ఉంటుంది. మా నిర్ణయాన్ని స్పీకర్‌కు అభ్యర్థన రూపంలో తెలియపరుస్తాం. అప్పటికీ స్పీకర్ స్పందించకపోతే ఆర్టికల్ 142 ప్రకారం మా అధికారాలు ఉపయోగించి చర్యలకు ఉపక్రమిస్తాం. గతంలో మాకున్న అధికారాలతో ఓ స్పీకర్‌ను కోర్టుకు పిలిపించిన విషయాన్ని మర్చిపోవద్దు' అంటూ ధర్మాసనం గుర్తుచేసింది. ముకుల్ రోహత్గీ వాదనల అనంతరం స్పీకర్ కార్యదర్శి తరపున అభిషేక్ మనుసింఘ్వీ, ఎమ్మెల్యేల తరపున రవిశంకర్ జంధ్యాల, ఎమెల్యేల తరపున గౌరవ్ అగర్వాల్‌లు వాదనలను వినిపించారు. స్పీకర్, స్పీకర్ కార్యదర్శి తరపున ముగ్గురు వాదనలను వినిపిస్తారా? ఏం చెప్పినా ఒకటే కదా మీ అందరూ చెప్పేది అంటూ జస్టిస్ గవాయి వారిని ఉద్దేశించి వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

### సీఎం రేవంత్‌పై సుప్రీం ఆగ్రహం

ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో 'రాష్ట్రంలో ఉపఎన్నికలు రావు' అంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను విచారణ సందర్భంగా బీఆర్ఎస్ తరపు న్యాయవాది ఆర్యమా సుందరం సుప్రీం ధర్మాసనం దృష్టికి తెచ్చారు. దీంతో సీఎం రేవంత్‌రెడ్డిపై సుప్రీంకోర్టు ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. 'స్పీకర్ సమక్షంలో ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే అది రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్‌ను అపహాస్యం చేసినట్లే' అని ధర్మాసనం మండిపడింది. అయితే తాను సీఎం తరపున వాదనలను వినిపించట్లేదని.. అందువల్ల ఆ వ్యాఖ్యల గురించి వివరించలేకపోతున్నానని ముకుల్ రోహత్గీ బదులిచ్చారు. దీనిపై జస్టిస్ గవాయ్ స్పందిస్తూ గతంలో అదే సీఎం తరపున ఒక కేసులో హాజరైన విషయం మర్చిపోవద్దంటూ గుర్తుచేశారు. 'రాజకీయ నాయకులు అసెంబ్లీలో ఏదైనా చెప్పినప్పుడు దానికి కొంత పవిత్రత ఉంటుంది, ప్రజలు ఆ మాటలను విశ్వసిస్తారు. మేము కోర్టు ధిక్కారణ నోటీసులు జారీ చేయడంలో నెమ్మదిగా ఉండొచ్చు.. కానీ శక్తిలేనివారమైతే కాదు. కాబట్టి ఇకపై ఇటువంటి వ్యాఖ్యలను పునరావృతం చేయొద్దని సీఎంకు చెప్పి హెచ్చరించండి' అని ధర్మాసనం రోహత్గీకి సూచించింది. అనంతరం ఈ కేసును గురువారానికి వాయిదా వేసింది. గురువారం స్పీకర్ కార్యదర్శి తరపున అభిషేక్ మనుసింఘ్వీ వాదనలు వినిపించనున్నారు. అనంతరం ఆర్యమా సుందరం రోహత్గీ, సింఘ్వీల వాదనలపై రిప్లై ఇవ్వనున్నారు.

## సెంట్రల్ వర్సిటీ భూములపై విచారణ



హెచ్‌సీయూ విద్యార్థులు దాఖలు చేసిన పిటిషన్లపై హైకోర్టులో విచారణ జరిగింది. ఈ భూమిని జాతీయ ఉద్యానవనంగా గుర్తించాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. దీంతో హైకోర్టు విచారణ చేపట్టింది. సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధంగా ప్రభుత్వం భూములను టీజీఐఐసీకి అప్పగించిందన్నారు. 2003లో 400 ఎకరాలను అప్పటి ప్రభుత్వం ఐఎంజీ అకడమిక్ భారత్‌కు విక్రయించారని వివరించారు. అంటే.. 5-8-2003లో నాడు ఎకరా భూమిని రూ. 50 వేలకు విక్రయించారని తెలిపారు. ఆ సమయంలో ఒక ఎకరం భూమి రూ. 26 లక్షలు విలువ ఉంటే.. కేవలం రూ. 50 వేలకు విక్రయించారని హైకోర్టు దృష్టికి ఆయన తీసుకు వెళ్లారు. ఇక 2006లో ప్రభుత్వం మారగానే ఈ భూముల విక్రయం.. నిబంధనలకు విరుద్ధంగా జరిగిందని.. ఈ నేపథ్యంలో వాటిని వెనక్కి తీసుకుందని తెలిపారు. నాటి నుంచి ఐఎంజీ భారత్ కోర్టులో ఈ భూమి కోసం పోరాడుతుందని గుర్తు చేశారు. ఐఎంజీ కేసులో ఇప్పటి వరకు ఈ భూమి ఫారెస్ట్ ఏరియా అని ఒక్క వాదన కూడా జరగలేదని..ఈ విషయాన్ని గమనించాలని హైకోర్టును ఆయన కోరారు. అలాగే ఈ భూమి ఎక్కడా ఫారెస్ట్ ఏరియాగా ప్రభుత్వం నోటిఫై చేయలేదన్నారు. ఇక గూగుల్ మ్యాప్‌లో మాన్సన్ ఏరియా బట్టీ- ఫారెస్ట్ ఏరియాగా కనిపిస్తుందని కోర్టుకు తెలిపారు. ఇది కేవలం ఇండస్ట్రీ భూమి మాత్రమేనని.. ఇది ఫారెస్ట్ ఏరియా మాత్రం కానే కాదని ఆయన వివరించారు. ఇక్కడ హెలిప్యాడ్‌లు సైతం నిర్మించారని గుర్తు చేశారు. డిఫెన్స్ మినిస్టర్ వచ్చినా ఇక్కడే హెలికాప్టర్ ల్యాండ్ అవుతుందని కోర్టుకు ఆయన విన్నవించారు. ఈ వాదనలు విన్న తెలంగాణ హైకోర్టు తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేసింది. గురువారం మధ్యాహ్నం 2.15 గంటలకు ఈ కేసును విచారిస్తామని కోర్టు స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో గురువారం వరకు ఆ భూమిలో ఎటువంటి చెట్లు నరకవద్దని ప్రభుత్వానికి హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

## రాహుల్ ఆదేశాల మేరకు బిసి కులగణన

నిర్ణయం తీసుకుందని తెలిపారు. రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని నిలబెట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అందుకే కుటగణన చేపట్టామని అన్నారు. బుధవారం నాడు ఢిల్లీలోని జంతర్ మంతర్ బీసీ పోరు గర్జనలో సీఎం పాల్గొని ప్రసంగించారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట తెలంగాణలో నిలబెట్టానని తెలిపారు. తండ్రి కొడుకు ఉద్యోగం ఊడకొట్టండి మీకు ఉద్యోగాలు వస్తాయని ఎన్నికల సమయంలో పాదయాత్రలో చెప్పానన్నారు. అన్న ప్రకారమే ఏడాదిలో 59 వేల ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. బీసీలది ధర్మబద్ధ కోరిక అది నెరవేర్చాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. బీజేపీ అందుకు సిద్ధంగా లేదని విమర్శించారు. మండల్ కమిషన్‌కు వ్యతిరేకంగా బీజేపీ యాత్ర చేసిందన్నారు. ఇందిరాగాంధీ దళిత్ కాదని.. కానీ ఆమె అందరికీ భూములు ఇచ్చారని.. ఇళ్లు కట్టించారని అన్నారు. అసైన్డ్ భూములు ఇందిరాగాంధీ ఇచ్చారన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల తీర్మానం ఆమోదించిన తేదీ ఫిబ్రవరి 4 అని.. ఫిబ్రవరి 4ను సోషల్ జస్టిస్ డే గా జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. తెలంగాణలో కులగణన చేసి బీసీల లెక్క 56.36 శాతం అని తేల్చిందని.. గుజరాత్ సహా దేశంలో ఏ రాష్ట్రంలోనూ కులగణన చేయలేదన్నారు. రాహుల్ గాంధీ మాట ప్రకారం తెలంగాణ మొట్టమొదటి సారి కులగణన చేసిందన్నారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పెంచమన్న డిమాండ్ మాత్రమే కాదు, ఉద్యోగ, విద్య రంగంలో కూడా ఈ పెంపు ఉండాలని నిర్ణయించామన్నారు. రిజర్వేషన్ల పెంపు కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న వ్యవహారమని.. అందుకే మేము తీర్మానం చేసి కేంద్రానికి పంపించామని తెలిపారు. మేము మా రాష్ట్రంలో పెంచుకుంటాం అన్నాం. మీ రాష్ట్రంలో చేయమని మేము అడగలేదు. మా రాష్ట్రంలో రిజర్వేషన్లు పెంచితే నరేంద్ర మోదీకి వచ్చిన కష్టమేంటి? మా పిల్లల చదువులు, ఉద్యోగాలు, రాజకీయ అవకాశాల కోసం 42 శాతం ఇవ్వాలని మేం ప్రయత్నం చేస్తుంటే.. మీకు ఏం కష్టం వచ్చింది? మా తీర్మానం ప్రకారం రిజర్వేషన్లు పెంచమని కోరుతూ బీజేపీ నేతలను బీసీ సంఘాలు కలిశాయి. అయినా ఉలుకు లేదు. పలుకు లేదు. అందుకే ఢిల్లీలో బీసీ మహా ధర్నా చేపట్టాల్సిన పరిస్థితి బీసీ సంఘాలకు ఏర్పడిందని సిఎం రేవంత్ అన్నారు. కురుక్షేత్ర యుద్ధంలో చెప్పినట్టు- 'అయిననూ హస్తిన పోయి రావలె'.. అన్నట్లు ఢిల్లీకి వచ్చి ధర్నా చేస్తున్నారు. మా మీద ఆధిపత్యం చెలాయించాలని చూడొద్దు. నిజాం పాలకులకు ఏ గతి పట్టిందో చూశారు. ఆంధ్రా పాలకులకు ఏం జరిగిందో చూశారు. మీరెప్పుడూ ఢిల్లీలో ఉండరు. గల్లీలోకి రావాల్సిందే. చిన్న సాయం చేస్తే జీవితాంతం గుర్తుపెట్టుకునే జాతులు మా బీసీ జాతులు. ఈ జాతులకు అన్యాయం చేస్తే ఎలా మర్చిపోతారు? దేశమంతటా మీరు అమలు చేస్తారా లేదా అని నేను అడగడం లేదు. మా తెలంగాణలో తీర్మానం చేసిన ప్రకారం పెంచమని మాత్రమే అడుగుతున్నాను' అని రేవంత్ అన్నారు. రాజకీయ పార్టీలన్నీ వ్యతిరేకించినా సరే అనేక బిల్లులు తెచ్చి చట్టాలు చేశారన్నారు. ట్రిపుల్ తలాఖ్ తెచ్చారని.. ఆర్టికల్ 370 రద్దు చేశారని... వ్యవసాయంపై నల్ల చట్టాలు తెచ్చారని తెలిపారు. మరి రిజర్వేషన్లను 42 శాతానికి పెంచడానికి ఏం సమస్య వచ్చిందని ప్రశ్నించారు. బీసీల కోసం ప్రాణాలు ఇస్తామని బండి సంజయ్ అంటారని.. 'మాకు మీ ప్రాణాలు వద్దు. 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వండి చాలు' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన బీసీ గర్జన మహా ధర్నాకు వివిధ పార్టీల ఎంపీలు మద్దు తెలిపారు. అసదుద్దీన్ ఓవైసీ, డీఎంకే కనిమొలి, ఎన్సీపీ ఎంపీ సుప్రియ సూలే మహాధర్నాకు మద్దతు ఇస్తూ ధర్నాలో పాల్గొన్నారు. అలాగే ఈ ధర్నాకు ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్,కొండ సురేఖ, విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు శ్రీహరి ముద్దిరాజు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, బిర్లా ఐలయ్య, వీర్లపల్లి శంకర్, ప్రకాష్ గౌడ్, ఎమ్మెల్సీ కోదండరాం, విహెచ్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ హాజరయ్యారు.

## కామారెడ్డి డిక్లరేషన్ ఏమైంది..?:కిషన్‌రెడ్డి

ప్రభుత్వం బీసీల సంక్షేమం, అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తోందని తెలిపారు. బీసీ జాతీయ కమిషన్‌కు రాజ్యాంగబద్ధతను కల్పించింది మోదీ ప్రభుత్వమేనని తెలిపారు. మోదీ విద్య, ఉద్యోగాల్లో బీసీ రిజర్వేషన్లను కచ్చితంగా అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నికల్లో బీసీలకు ఇచ్చిన హామీల అమలులో వైఫల్యాలనుంచి ప్రజల దృష్టి మళ్లించే రాజకీయ కుట్రలు చేస్తున్నారని కిషన్‌రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై ధ్వజమెత్తారు.

## అమీన్‌పూర్ పిల్లల మృతి కేసును ఛేదించిన పోలీసులు

జరిగిన ఈ ఘటన చాలా సంచలనం సృష్టించింది. ముందుగా భర్తను అనుమానించారు పోలీసులు. లోతైన దర్యాప్తు తర్వాత భార్య రజిత బాగోతం బయటపడింది. కొన్నాళ్ల క్రితం రజిత టెన్త్ క్లాస్‌మేట్స్ గెట్ టుగెదర్‌కు వెళ్లింది. అక్కడ ఓ స్నేహితుడితో పరిచయం వివాహేతర సంబంధానికి దారి తీసింది. ఈ సంబంధానికి పిల్లలు అడ్డొస్తున్నారనే కారణంతో వాళ్లను చంపాలని ప్లాన్ చేసింది. ఫిబ్రవరి 27 శుక్రవారం రాత్రి పిల్లలకు పెరుగన్నంలో విషం పెట్టి తినిపించింది. భర్త చెన్నయ్య ఆరోజు పెరుగు తినకుండా భోజనం ముగించాడు. తర్వాత వాటర్ ట్యాంకర్ డ్రైవింగ్ పనిపై బయటకు వెళ్లిపోయాడు. తిరిగొచ్చాక చూస్తే పిల్లలు విగతజీవులుగా పడి ఉన్నారు. ముగ్గురు పిల్లలు ప్రాణాలు కోల్పోయారు. 12 ఏళ్ల సాయికృష్ణ, 10 ఏళ్ల మధు ప్రియ, 8 ఏళ్ల గౌతమ్ మృతితో తీవ్ర విషాదం నెలకొంది. ఎందుకిలా జరిగిందో తనకు తెలియదని, తాను కూడా తీవ్ర అస్వస్థతకు గురయ్యానని రజిత చెప్పడంతో ఆమెను ఆస్పత్రిలో చేర్పించాడు భర్త. చివరికి విచారణలో ప్రియుడితో కలిసి రజిత చేసిన ఘోరం బయటపడింది. రజితతోపాటు ఆమె ప్రియుడూ ఇప్పుడు పోలీసుల అదుపులో ఉన్నారు. వివాహేతర సంబంధం మోజులో పడి కడుపున పుట్టిన బిడ్డలను చంపుకోవటంపై స్థానికులు మండిపడుతున్నారు. ఆమెకు కఠిన శిక్ష వేయాలని కోరుతున్నారు.





# అక్రమ షెడ్లపైన మౌనం ఎందుకు..

నాగారం మున్సిపాలిటీలో రెచ్చిపోతున్న అక్రమార్కులు, అధికారులకు ఎన్ని సార్లు పిర్యాదు చేసిన పట్టించుకునే నాధుడే లేడు, అక్రమార్కులను ప్రోత్సహిస్తున్నదెవరు ? అక్రమార్కులకు అండగా అధికారులు ? అక్రమార్కుల ఆగడాలకు చెక్ పెట్టేది ఎన్నడు? కాసులకు కక్కుర్తి పడి అక్రమార్కుల వలలో అధికారులా ? అక్రమ నిర్మాణాలపై చర్యలు ఎవరు తీసుకుంటారు అనే అనుమానం లేకపోలేదు ! నాగారం మున్సిపాలిటీలో ఏం జరుగుతుంది

**పట్టించుకోని కమీషనర్,టౌన్ ప్లానింగ్ అధికారులు**

**అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు.. కొమ్ముకాస్తున్న ప్రజాప్రతినిధులు!**

**అధికారులే ఆక్రమార్కులను ప్రోత్సహిస్తున్నారనే అనుమానాలు?**

**నాగారం మున్సిపాలిటీలో ఎం జరుగుతుంది**

**కీసర,ఏప్రిల్ 02,(అక్షరగళం) :** మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం పట్టణ పరిధిలో అక్రమ నిర్మాణాలకు హద్దు అదుపు లేకుండా పోతుంది.అక్రమార్కులు ఇష్టారాజ్యంగా అక్రమ షెడ్ల నిర్మాణాలు నిర్మిస్తున్నారు.అడ్డుకోవాల్సిన అధికారులు మాత్రం నిద్రమత్తులో మునిగిపోతున్నారని విమర్శలు వెలువెత్తుతున్నాయి.అక్రమ నిర్మాణాలు జరగకుండా చూసుకోవాల్సిన అధికారులు కాసులకు కక్కుర్తి పడి అక్రమ షెడ్లకు అజ్యం పోస్తున్నారు.నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు చర్లపల్లి లో ఎలాంటి అనుమతి లేకుండా భారీ అక్రమ షెడ్ నిర్మాణం జరుగుతున్నప్పటికీ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.నాగారం మున్సిపాలిటీ పరిధిలో ఏ నిర్మాణం చేపట్టిన అనుమతులు తప్పనిసరి.కానీ అక్రమార్కులు నిబంధనలకు విరుద్ధంగా టౌన్ ప్లానింగ్ చైన్ మెన్ ల అండదండలతో అక్రమ షెడ్లు నిర్మిస్తున్నారు.దీంతో మున్సిపాలిటీ ఆదాయానికి భారీగా గండి పడుతుంది.అయినప్పటికీ దాన్ని ఆచరించడంలో అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారని మామూళ్లకు అలవాటుపడి వాటిని పట్టించుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి.ఫిర్యాదులు చేస్తే అధికారుల దృష్టికి తీసుకెళ్లిన తూతూ మంత్రంగానే నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకోవడం యజమానుల ద్వారా అందినకాడికి దండుకుంటూ అక్రమ షెడ్లపై ఎలాంటి చర్యలు తీసుకున్న పాపాన పోలేదు.యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు జరుపుతుంటే అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనా టౌన్ ప్లానింగ్ అధికారులు చొరవ తీసుకుని అక్రమ నిర్మాణాలను కూల్చివేసి, నిర్మాణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.నాగారం మున్సిపల్ పరిధిలోని అక్రమ షెడ్ల నిర్మాణాలపై తక్షణమే సంబంధిత అధికారులు కమిషనర్,జిల్లా కలెక్టర్ అక్రమ షెడ్ల నిర్మాణాలపై కొరడా జూలిపించి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.







# మహిళపై గ్యాంగ్ రేప్ కు పాల్పడిన యువకులకు 14రోజుల జ్యూడిషల్ కస్టడి..

## జిల్లాలో దేవాలయాల వద్ద పటిష్ట బందోబస్తు..

## జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్..

**కల్వకుర్తి, ఏప్రిల్ 02(అక్షరగళం):** నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండల పరిధిలోని ఊరుకొండ పేట దేవాలయ సమీపంలో వివాహిత మహిళపై లైంగిక దాడి అత్యాచారానికి పాల్పడిన నిందితులను అరెస్ట్ చేసి 14 రోజులు జ్యుడీషియల్ కస్టడీకి తరలించినట్లు జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ తెలిపారు. బుధవారం కల్వకుర్తి డిఎస్పి కార్యాలయ ఆవరణలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మీడియా సమావేశంలో మాట్లాడుతూ వివాహిత మహిళపై అత్యాచారానికి పాల్పడిన నిందితులకు హైకోర్టు సహకారంతో ఫాస్ట్ ట్రాక్ కోర్టులో శిక్ష పరితగతిన పడే విధంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఊరుకొండ మండలం ఊరుకొండపేట గ్రామానికి మర్పాకుల ఆంజనేయులు (25), ఎండి సాధిక్ బాబా(28),వాగులదాస్ మణికంఠ (21),కార్తీక్ (20), మట్టా మహేష్ గౌడ్ (28), హరీష్ గౌడ్ (23), మట్టా ఆంజనేయులు (24) ఒక ముఠాగా ఏర్పడి ఊరుకొండ పేట ఆంజనేయస్వామి దేవాలయానికి వచ్చే వారిని రెక్కీ నిర్వహిస్తూ వారి కదలికలను ఆసరాగా చేసుకుంటారని తెలిపారు.ఈ క్రమంలో ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయానికి వచ్చిన కుటుంబ సభ్యులు, పిల్లలతో శనివారం ఆలయానికి చేరుకున్నారు. దేవాలయంలో ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ విధులు నిర్వహిస్తున్న మట్టా మహేష్ గౌడ్ వీరిని పసిగట్టి తన మిత్రులకు తెలిపారు.ఈ క్రమంలో రాత్రి 10:30 ప్రాంతంలో దేవాలయానికి 150మీటర్ల దూరంలో వెళ్లిన వివహిత మహిళ కాల కృత్యాలు తీర్చుకోవడానికి వెళ్ళింది. నలుగురు నిందితులు 70 మీటర్ల దూరానికి ఆ వివాహిత మహిళను తీసుకెళ్లి మిగతా ముగ్గురు కు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వడంతో వారు ఘటన స్థలానికి చేరుకొని బంధువులపై దాడి ఆమెను ఏడుమంది యువకులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. అత్యాచారునికి గురి అయిన వివాహిత మహిళ దాహం వేస్తుందని నీళ్ల కోసం ప్రాధాయపడగా క్రూరత్వంతో ఆ దుండంగులు మూత్రం పోసారని జిల్లా ఎస్పీ వివరించారు. వారి వద్ద ఉన్న బంగారు ఆభరణాలు లాక్కొని 6000 నగదును తీసుకున్నారు. సమాచారాన్ని బయటికి చెప్తే సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తామని బెదిరించారని ఎస్పీ తెలిపారు. నిస్తహాయస్థితిలో ఉన్న వారు సోమవారం ఉదయం ఊరుకొండ మండలం ఊరుకొండ



పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఊరుకొండ ఎస్సై కృష్ణదేవ అనుమానం వచ్చి ఈ విషయాన్ని డి.ఎస్.పి కి సమాచారం ఇవ్వడంతో డి.ఎస్.పి వెంకటేశ్వర్లు, సీఐ నాగార్జున, కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి, వెల్దండ సీఐ విష్ణువర్ధన్ రెడ్డి రెండు బృందాలుగా ఏర్పడి సీసీ ఫుటేజ్ ఆధారంగా మొదట ఆలయంలో నిందితున్నీ అదుపులోకి విచారించారు. వివాహిత గ్యాంగ్ రేప్ పై గ్యాంగ్ రేప్ చేసిన ఏడుగురుపై క్రైమ్ 34 2025,70(గ్యాంగ్ రేప్ ),351(3 క్రిమినల్ ఇంటిమిడేషన్ ),310(2 డాకోటీ ) సెక్షన్ల కింద కేసును నమోదు అరెస్టు చేసామన్నారు కేసు చేదించిన కల్వకుర్తి సబ్ డివిజన్ పరిధిలోని సిఐ ఎస్ఐలను అభినందించారు. జిల్లాలో ప్రసిద్ధికెక్కిన దేవాలయాల వద్ద పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జరిగిన సంఘటనపై ప్రభుత్వం రాష్ట్ర డిజిపి సీరియస్ గా ఉన్నారని అన్నారు. వివాహిక మహిళను మెడికల్ హెల్త్ చెకప్ చేసిన అనంతరం హెల్త్ కండిషన్ మెరుగుగా ఉందని తెలిపారు. ప్రభుత్వ మహిళకు అవుట్సోర్సింగ్ ఉద్యోగం కల్పిస్తున్నట్లు తెలిపారు. దేవాలయాల ప్రాంగణంలో అరాచక శక్తులను గుర్తించి ఆలయానికి వచ్చే భక్తులు ఆయా పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేయాలని తెలిపారు. దేవాలయాల సమీపంలో మధ్యాహ్నం ఎక్సైజ్ శాఖ తో కలిసి నియంత్రిస్తున్నట్లు చెప్పారు. పట్టుబడ్డ నిందితులను పోలీస్ కస్టడీకి తీసుకొని మరిన్ని చేసిన ఆగైత్యాలపై విచారణ చేస్తామన్నారు. సమావేశంలో కల్వకుర్తి డిఎస్పి వెంకటేశ్వర్లు, సీఐ నాగార్జున, విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్సై మాధవరెడ్డి, కృష్ణదేవ, కురుమూర్తి,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## సన్న బియ్యం పథకం పేదలకు వరం

### కాంగ్రెస్ యువ నాయకులు గున్నేళ్ళ శ్రీనివాస్

**వెల్దండ ఏప్రిల్ 02 (అక్షర గళం):** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్నబియ్యం పథకం చారిత్రాత్మకమని కాంగ్రెస్ యువ నాయకులు గున్నేళ్ళ శ్రీనివాసులు అన్నారు బుధవారం రాచూర్ గ్రామ పట్టణంలోని రేషన్ దుకాణం లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులతో కలిసి లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల పేదలు ప్రజలు కడుపునిండా అన్నం తినాలన్న గొప్ప లక్ష్యంతో ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. అర్హులైన ప్రతి లబ్ధిదారులందరికీ 6 కిలోల చొప్పున సన్న బియ్యం అందించడం జరుగుతుందని వారు అన్నారు ఇలాంటి పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపుతాయని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పేదల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తున్నారని గున్నేళ్ళ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకులు గుత్తి చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీ గుత్తి వెంకటయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యురాలు గోకమళ్ళ కలమ్మ తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## తరగతుల గదుల నిర్మాణానికి 20 గుంటల స్థలం కేటాయిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు

### కృతజ్ఞతలు తెలిపిన బీజేపీ నేత ఆకుల సతీష్



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 02, (అక్షర గళం) :** బాచుపల్లి ప్రభుత్వ పాఠశాలకు తరగతుల గదుల నిర్మాణం కోసం 20 గుంటల స్థలం కేటాయిస్తూ కలెక్టర్ గౌతమ్ ఉత్తర్వులు ఇవ్వడం పై ఎమ్మార్వో కి పోల్ సింగ్ , అడిషనల్ కలెక్టర్ విజేందర్ రెడ్డి , లా ఆఫీసర్ చంద్రావతి, ఎంఈఓ లకి బీజేపీ నేత ఆకుల సతీష్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు 5 నెలలుగా పలుమార్లు అధికారులను కలిసి విన్నవించగా సానుకూలంగా స్పందించిన రెవెన్యూ కలెక్టర్ ఆఫీస్ సానుకూలంగా స్పందించి వాటర్ వర్క్స్ నుండి అదనంగా ఉన్న 20 గుంటల స్థలాన్ని ప్రభుత్వ పాఠశాల అదనపు తరగతుల కోసం కేటాయించినందుకు ధన్యవాదాలు తెలిపారు.



## బాధిత కుటుంబానికి అవోపా చేయూత

**కల్వకుర్తి, ఏప్రిల్ 02(అక్షరగళం):** ఇటీవల జరిగిన షార్ట్ సర్క్యూట్ వల్ల ఆస్తి నష్టం సంభవించిన బాధిత కుటుంబాలను బుధవారం అవోపా ఆధ్వర్యంలో పరామర్శించి 25,000/-రూ ఆర్థిక సహాయాన్ని ఆ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ ఈ సందర్భంగా మారం రాఘవేంద్ర రాకేష్లను పరామర్శించి జరిగిన ఘటనపై విచారం వ్యక్తం చేసి మనోధైర్యాన్ని కల్పించారు. కార్యక్రమంలో అవోపా అధ్యక్షులు పంపిశెట్టి సతీష్ గుప్త, ప్రధాన కార్యదర్శి యాదా శోభన్ బాబు, ఆర్థిక కార్యదర్శి బిళ్ళకంటి వెంకటేశ్వర్లు, సీనియర్ సభ్యులు కూనా కృష్ణయ్య, గోవింద్ సుధాకర్, వీరబొమ్మ గౌరయ్య,గార్లపాటి నరసింహయ్య,పోల రాజేంద్రప్రసాద్,జూలూరి రవి,గుండ్ల శ్రీనివాస్, దాచేపల్లి తిరుపతయ్య, దాచేపల్లి మనోహర్, జిహెచ్ఎం రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించిన సైబర్ క్రైమ్ డీఎస్పీ గిరి కుమార్

**వెల్దండ ఏప్రిల్ 02 (అక్షర గళం):** వెల్దండ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించిన డీఎస్పీ గిరి కుమార్ సీఐ విష్ణువర్ధన్ రెడ్డి ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే వ్యక్తిగత సమాచారం చెప్పొద్దన్నారు ఆధార్ కార్డు నెంబర్ ఫోన్ నెంబర్ బ్యాంక్ ఖాతా నెంబర్ ఓటీపీలను చెప్పొద్దని సైబర్ నేరాలపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు విద్యార్థులు మంచిగా చదువుకొని పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని అలాగే భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదగాలని విద్యార్థులకు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్సై కురుమూర్తి పాఠశాల సిబ్బంది పోలీస్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

# నిరుపేదల కడుపు నింపడమే ప్రభుత్వ ధ్యేయం

## పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ




**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 02, (అక్షర గళం) :** నిరుపేదల కడుపు నింపడమే ప్రభుత్వ ధ్యేయం అని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నూతనంగా చేపట్టిన సన్నబియ్యం పథకంలో భాగంగా చందానగర్ డివిజన్ పరిధిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మున్సిపల్ కల్యాణ మండపంలో పేదవారికి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్నబియ్యం అందజేసే కార్యక్రమాన్ని రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్, ఎంబీసీ చైర్మన్ జేరిపేటి జైపాల్, కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, మంజుల రఘునాథ్ రెడ్డి, ఉప్పలపాటి శ్రీకాంత్, నార్నె శ్రీనివాసరావు, డిఎస్ఓ శ్రీనివాస్ , ఎఎస్ఓ పుల్లయ్య,డీఎం గోపి కృష్ణ లతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న చరిత్రాత్మక నిర్ణయం తో ప్రతి "పేదవారికి పట్టెడన్నం పెట్టాలన్న ఆలోచనతో సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఆకలితో అలంటించే పేదవాడికి సన్న బియ్యం అందించడం ద్వారా ఎంతో పుణ్యం కలుగుతుందన్నారు. రాష్ట్రంలోని 3 కోట్ల 10 లక్షల మందికి ఆరు కిలోల సన్నబియ్యం అందచేయడం జరుగుతుందన్నారు. అందుకు ఎన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చయినా ప్రభుత్వం భరిస్తుందన్నారు. ఇది చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పథకం అన్నారు. పేదవారి గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోవాలన్న సంకల్పంతో ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. అర్హులైన నిజమైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందచేస్తాం అని , రేషన్ కార్డుల పంపిణీ అనేది నిరంతరం ప్రక్రియ అని, రేషన్ బియ్యం అవసరం లేని వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మానవతా దృక్పథంతో తిరిగి ఇస్తే నాలుగు పేద కుటుంబాలకు అండగా నిలిచే వారు అవుతారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు , కాలనీ వాసులు ,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌సియు భూముల వేలం ఆపాలి



## కార్పొరేట్ల మాయలో కాంగ్రెస్ సర్కార్: కొంగరి వెంకట మావో



**అక్షరగళం చేర్యాల ప్రతినిధి :** కార్పొరేటు పెట్టుబడిదారుల మాయలో పడి కాంగ్రెస్ సర్కారు విద్యార్థులపై, ప్రజాస్వామ్య వాదులపై నిర్బంధాన్ని ప్రయోగించి అరెస్టులు చేయడం కేసులు పెట్టడం దుర్మార్గమైన చర్య అని ఈ విధానాన్ని వెంటనే మానుకొని హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ భూముల జోలికి వెళ్లకుండా ఉండాలని ఈ భూముల వేలాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలను తీవ్రంగా వ్యతిరేకించడం జరిగింది. బుధవారం రోజున సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా చేర్యాల మండల కేంద్రంలోని పాత బస్టాండ్ ఆవరణలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కొంగరి వెంకట మావో మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన 400 ఎకరాల భూమిని యూనివర్సిటీకే వదిలివేయాలని ఈ భూముల వేలాన్ని ఉపసంహరించుకోవాలని కార్పొరేటు శక్తులతో కుమ్ముక్కై దొడ్డి దారిన సొంత లాభాలు పొందే విధంగా వ్యవహరించే విధానం మార్చుకోవాలని ఈ భూముల జోలికొస్తే విద్యార్థులు, ప్రజాస్వామ్యవాదులు ,వామపక్షాలు ,ప్రతిపక్ష పార్టీలు చూస్తూ ఊరుకోరని వీరి పట్ల నిర్బంధాన్ని ప్రయోగించి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయాలని చూస్తూ అధికార అహంకారంతో పోతే పతనం తప్పదని ఇకనైనా ఈ ప్రయత్నాన్ని మానుకోవాలని ఈ భూముల జోలికి వెళ్ళవద్దని నిరసన తెలియజేస్తూ విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో సిపిఎం చేర్యాల మండల కార్యదర్శి బండ కింది అరుణ్ కుమార్, పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, పోలోజు శ్రీ హరి, ముస్త్యాల ప్రభాకర్, బోయిని మల్లేశం, కాసెట్టి ఆంజనేయులు, కొంగరి శ్రీధర్, బియ్య సిద్దులు, శనిగరం కిష్టయ్య ,యాడారం బ్రహ్మయ్య, శనిగరం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గోల్కొండను ఏలిన బహుజన చక్రవర్తి సర్వాయి పాపన్న జీవితం అసమానం

## పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 02, (అక్షర గళం) :** గోల్కొండను ఏలిన బహుజన చక్రవర్తి సర్వాయి పాపన్న జీవితం అసమానం అని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ కొనియాడారు. బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వ వర్ధంతి సందర్భంగా మియాపూర్ డివిజన్ పరిధిలోని ఆల్విన్ %ఙ% రోడ్డు వద్ద గల శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి ఎంబీసీ చైర్మన్ జేరిపేటి జైపాల్, కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్ , ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి , గౌడ సోదరులతో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి జీవితం అసమానమన్నారు. మొట్టమొదటి బహుజన వీరుడు, బహుజన చక్రవర్తి ,బహుజన నాయకుడు అయినా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళు లర్పించామన్నారు. ఆయన జీవితం ఎంతో మందికి స్ఫూర్తిదాయకం అని కొనియాడారు. సామాన్యులనే సైనికులుగా మార్చి భువనగిరి కోటనే కాదు ఏకంగా గోల్కొండ కోటనే కొల్లగొట్టిన సర్వాయి పాపన్న జీవితం అందరికి ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు దొంతి లక్ష్మీనారాయణ గౌడ్, ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి పుట్ట వినయ్ కుమార్ గౌడ్, యువజన విభాగం అధ్యక్షులు బాలింగ్ గౌతమ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి లీలానంద గౌడ్, కోశాధికారి నిమ్మల ధాత్రినాథ్ గౌడ్, గౌడ సంఘం ప్రముఖులు పి అశోక్ గౌడ్, యాదగిరి గౌడ్, కరుణాకర్ గౌడ్, రాచమల్ల ఓం ప్రకాష్ గౌడ్, నిమ్మల ఆనంద్ గౌడ్, మూల అనిల్ గౌడ్, ఏకాంత్ గౌడ్, లింగం గౌడ్, మల్లేష్ గౌడ్, రాములు గౌడ్, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, వీరేందర్ గౌడ్, పవన్ గౌడ్, సాయికుమార్ గౌడ్, జగన్ గౌడ్, గణేష్ గౌడ్ , ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ ,చాంద్ పాషా, జహీర్, మల్లేష్ గౌడ్, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**అమనగల్లు, ఏప్రిల్ 02 (అక్షర గళం) :** మాడ్గుల మండలం నాగిళ్ల గ్రామానికి చెందిన పల్లేటి భాగ్యమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు బుధవారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం రాష్ట ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో 10,000 ఆర్థిక సాయం అందజేశారు. పరామర్శించిన వారిలో పులికంటి మహేష్, బరిగెల శివ, పల్లేటి జంగయ్య, సాయికృష్ణ, శ్రీశైలం, పల్లేటి లింగం, పల్లేటి పెద్దయ్య, పోలె నర్సింహా తదితరులున్నారు.





## సైబర్ నేరగాల్లపై అవగాహన.

**అక్షరగళం చేర్యాల ప్రతినిధి :** కొమురవెల్లి మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సబ్ ఇన్స్పెక్టర్ ఎల్.రాజు ఆధ్వర్యంలో సైబర్ నేరగాల్ల పై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ఐపీఎల్ బెట్టింగ్స్ గురించి, వివిధ రకాల బెట్టింగ్ అప్లికేషన్ల గురించి అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తేవాలని అలాగే భవిష్యత్తులో రానున్న కాలంలో మంచి ఉన్నత స్థాయికి ఎదగాలని ఎస్సై రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ రమేష్, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, కొమరవెల్లి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సన్న బియ్యం పంపిణీ తో పేదలకు ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట

### జిల్లెల్ల మాజీ సర్పంచ్ గుమ్మంకొండ రాములు

**కల్వకుర్తి, ఏప్రిల్ 02(అక్షరగళం):** ఆహార భద్రత కార్డులు కలిగిన ప్రతి కుటుంబానికి సన్న బియ్యం పంపిణీ ద్వారా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని జిల్లెల్ల మాజీ సర్పంచ్ గుమ్మంకొండ రాములు అన్నారు. బుధవారం కల్వకుర్తి మండల పరిధిలోని జిల్లెల గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని జిల్లెల్ల రాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీమంతులకు సమానంగా ప్రతి పేదవాడు కడుపునిండా సన్నబియ్యంతో భోజనం చేయాలని దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదలకు అండగా నిలుస్తున్నారని అన్నారు. దేశ చరిత్రలో తెలంగాణ రాష్ట్రంలో సన్న బియ్యం రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేయడం చారిత్రాత్మకంగా నిలు స్తుందని అన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శి తిరుపతి గౌడ్ హనుమాన్ దేవాలయ కమిటీ చైర్మన్ రవి గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎముక రవి,ఎస్సి సెల్ అధ్యక్షుడు మహేందర్, మాజీ వార్డు సభ్యులు బాల్ జంగయ్య, డీలర్ రాములు,ఎముక రాము,డొక్కా జంగయ్య,రాజు,కోటేష్, యాదయ్య, చిన్న జంగయ్య, శివ లతోపాటు గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సన్నబియ్యం ఘనత కేంద్ర ప్రభుత్వానిదే



**ఆమనగల్లు, ఏప్రిల్ 02 (అక్షరగళం) :** రాష్ట్రంలోని పేద ప్రజలకు రేషన్ షాపుల ద్వారా లభించే సన్నబియ్యం కోసం కేంద్ర ప్రభుత్వం రూ. 10 వేల కోట్లు ఖర్చు చేస్తుందని, ఈ పథకం ఏర్పాటు చేసిన ఘనత కేంద్ర ప్రభుత్వాని దేనని ఆమనగల్లు మున్సిపల్ అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో అయన మాట్లాడుతూ.. రైతుల నుంచి సేకరించే బియ్యానికి, సంచులకు, రవాణా, కూలీలకు కేంద్ర ప్రభుత్వమే డబ్బు చెల్లిస్తుందన్నారు. ఈ ప్రక్రియను నిర్వహించేందుకు తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న అప్పును, దానికి సంబంధించిన వడ్డీని కేంద్రమే భరిస్తుందన్నారు. పేదలకు ఇచ్చే సన్నబియ్యం అయ్యే ఖర్చు ఒక కేజీకి రూ. 50 అయితే రూ. 10 రాష్ట్ర ప్రభుత్వం భరిస్తే రూ. 40 కేంద్ర ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయాన్ని దాచిపెట్టి రాష్ట్ర ప్రభుత్వమే సన్నబియ్యాన్ని ఉచితంగా సరఫరా చేస్తుందని ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. రేషన్ కార్డులో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఫోటోను పెట్టాలని డిమాండ్ చేశారు.



## లైన్స్ క్లబ్ సభ్యుడు కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ రైస్ మిల్లర్స్ అధ్యక్షులు బీచాని బాలకృష్ణకు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం

**కల్వకుర్తి, ఏప్రిల్ 02(అక్షరగళం):** కల్వకుర్తి లైన్స్ క్లబ్ సభ్యుడు బీచాని బాలకృష్ణను కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన నివాసంలో లైన్స్ క్లబ్ కల్వ కుర్తి అధ్యక్షుడు కల్మిచర్ల రమేష్ ఆధ్వర్యంలో శాల్వాలతో ఘనంగా సత్కరి ంచారు. మాజీ ఎంపీటీసీ కల్మిచర్ల గోపాల్ తో లైన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న స్ఫూర్తితో సామాజిక న్యాయంకై ఉద్యమిద్దాం. : బండకింది అరుణ్ :




**అక్షరగళం చేర్యాల ప్రతినిధి :** సర్వాయి పాపన్న స్ఫూర్తి తో సామాజిక న్యాయం కై నేటి యువత పోరాడాలని తెలంగాణా కల్లు గీత కార్మిక సంఘం సిద్ధిపేట జిల్లా కార్యదర్శి బండకింది అరుణ్ పిలుపునిచ్చారుబుధవారం రోజున స్థానిక పాత బస్టాండ్ వద్ద బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న 315బీ వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన, అనంతరం అరుణ్ మాట్లాడుతు, ఒక సామాన్య కల్లుగీత కార్మిక కుటుంబంలో పుట్టిన సర్వాయి పాపన్న సమాజం బాగుండాలని కోరుకున్నాడు. అందుకు సిద్ధమై కల్లుగీసే కత్తిని పక్కన పెట్టి ఖడ్గం చేతపట్టాడు. మొగలు సైన్యంపై తిరగబడ్డాడు. విజయం సాధించి మంచి పాలన అందించాడు. అందుకే వారి స్ఫూర్తితో నేడు సమాజంలో అసమానతలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలనీ ఆయన కోరారు.భారత రాజ్యాంగంలో చెప్పినట్టుగా ఆర్థిక, సామాజిక, రాజకీయ సమానత్వం కై ఉద్యమించాలని పిలుపునిచ్చారు, పాపన్న గురించి నేటి తరానికి చెప్పడం తో పాటు కష్ట జీవుల తరపున నిలబడి పోరాటం చేయడమే వారికి నిజమైన నివాళి అన్నారు. ప్రభుత్వాలు కల్లు గీత కార్మికులను పట్టించుకోవడం లేదన్నారు, అందుకు కల్లు గీత వృత్తి రోజు రోజుకు తగ్గిపోతుందన్నారు,.భారత రాజ్యాంగంలో అంబేద్కర్ చెప్పిన విధంగా అన్ని రంగాలలో సమానత్వం కోసం పాటుపడాలని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లు అమలు చేయాలని రాష్ట్ర శాసనసభలో చేసిన తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో గీత కార్మికుల కు ఇచ్చిన హామీలు అమలు చేయాలని లేని పక్షంలో సర్వాయి పాపన్న , కంటమయ్య, రేణుక ఎల్లమ్మ స్ఫూర్తితో ఉద్యమానికి సిద్ధమవ్వాలని గీత కార్మికులకు పిలుపునిచ్చారు,

ఈ కార్యక్రమంలో KGKS చేర్యాల మండల అద్యక్ష, కార్యదర్శులు అణగోని నర్సింలు, అకుల కనకయ్య, చేర్యాల పట్టణ గౌడ సంఘం అధ్యక్షులు పచ్చిమడ్ల సిద్దులు గౌడ్,kgks చేర్యాల పట్టణ గౌరవాధ్యక్షులు అంబాల రాములు గౌడ్,kgks చేర్యాల పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు గుడాల గణేష్, పచ్చిమడ్ల రాములు,kgks నాయకులు గొట్టిపర్తి రాజు, పచ్చిమడ్ల సత్తయ్య,గుడాల రాజయ్య, అంబటి గోపాల్ ,గుడాల ఐలయ్య, పోతుగంటి యాదగిరి,బుడిగే సత్తయ్య , నేరెళ్ళ నరేష్,బుడిగె శ్రీనివాస్, బూడిద చేంధు,బూడిగే వెంకటేష్,రమేశ్, తాళ్ళపల్లి, పొతుగంటి రమేశ్, వెంకటేశం,తదితరులు పాల్గొన్నారు




## సన్న బియ్యం పంపిణీ ప్రారంభం

**వెల్దండ ఏప్రిల్ 02 (అక్షర గళం):** వెల్దండ మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పేదప్రజల సంక్షేమంలో భాగంగా రేషన్ కార్డు లబ్ధిదారులకు నాణ్యమైన బియ్యాన్ని అందించే లక్ష్యంతో ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి ఆదేశాల మేరకు వెల్దండ మండల కేంద్రంలోని రేషన్ షాపులో రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని వెల్దండ తహసిల్దార్ కార్తీక్ కుమార్ కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా మనీలా సంజీవ కుమార్ యాదవ్ కిసాన్ సెల్ తాలూకా అధ్యక్షులు పర్వత్ రెడ్డి సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు ఎర్ర శ్రీను కొయ్యల పుల్లయ్య సిమ్ముల తిరుపతిరెడ్డి గుద్దేటి నారాయణ ఎండి రషీద్ శంకర్ నాయక్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ముదిగొండ రమేష్ ఎండి హమీద్ మారేపల్లి శ్రీను రేవెల్లి రాజు రేషన్ డీలర్ సంఘం అధ్యక్షులు జంగయ్య రేషన్ షాప్ డీలర్ పుష్పగిరి ఎండి సమీర్ మట్ట భరత్ గౌడ్ మాడుగుల రమేష్ తదితరులు పాల్గొన్నారు

# సిపిఎం ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేద్దాం..!

## సిపిఎం సీనియర్ నాయకులు చిలుక బాల్ రెడ్డి.



**కల్వకుర్తి, ఏప్రిల్ 02(అక్షరగళం):** సిపిఎం పార్టీ ఆల్ ఇండియా మహాసభలు తమిళనాడులోని మధురై నగరంలో జరుగుచున్నందున మహాసభలను జయప్రదం చేయాలని ఈరోజు రాష్ట్ర పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలకు పిలుపు ఇవ్వడంతో కల్వకుర్తి పట్టణంలోని విద్యానగర్లో పార్టీ కార్యాలయం ముందు సిపిఎం సీనియర్ నాయకులు చిలక బాల్రెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో పాల్గొని పార్టీ సీనియర్ నాయకులు ఎంప్లాయిస్ వాయిస్ పత్రిక ఎడిటర్ కెవి (కె.వెంకటేశ్వర్లు) పాల్గొని ప్రసంగించారు.సిపిఎం పార్టీ ఆల్ ఇండియా మహాసభలు ఈరోజు నుండి ప్రారంభమవుతున్నాయని సిపిఎం మహాసభలు అంటేనే దానికి చాలా ప్రాధాన్యత ఉంటుందని మహాసభల్లో చర్చించి రైతులు కార్మికులు పేదలు అభ్యున్నతి కోసం కీలక నిర్ణయాలు చేయడం జరుగుతుందని నేటి పాలకులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టటానికి మహాసభల్లో చర్చించి ముఖ్యమైన నిర్ణయాలు చేసి రాబోయే రోజుల్లో పోరాటాలకు సిద్ధం చేయడానికి మహాసభలు దోహదపడతాయని తెలిపారు. రైతు చట్టాల మార్పు నూతన విద్యా విధానం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మార్చి కార్మికులకు నష్టం కలిగించే విధానాల పై ప్రజలు పోరాడాలని బడా కార్పొరేటర్ రావాల కోసం 16 లక్షల కోట్ల రుణాలు మాఫీ చేశారని కానీ రైతులకు గిట్టుబాటు ధర కల్పించడానికి ప్రభుత్వాలకు చేతులు రావడంలేదని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. ఆంజనేయులు, జిల్లా కమిటీ సభ్యులు పరశురాములు ,రైతు సంఘం నాయకులు కిషోర్, ప్రజానాట్యమండలి జిల్లా కన్వీనర్ జగన్, కల్వకుర్తివిజయ్ ,సిఐటియు నాయకులు మల్లేష్ కెవిపిఎస్ నాయకులు చంద్రయ్య మరియు కళాకారులు సౌజన్య, మానస, అర్చన, రాము, భద్రి, పరశు రామ్పాల్గొన్నారు.



## సర్వాయి పాపన్నకు ఘన నివాళి

ఆమనగల్లు, ఏప్రిల్ 02 (అక్షర గళం) : సర్దార్ సర్వాయి పాపన్న ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కల్వకుర్తి నియోజకవర్గం గౌడ సంఘం అధ్యక్షుడు చుక్క అల్లాజీ గౌడ్ అన్నారు. బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా బుధవారం ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని కాటమయ్య దేవాలయ ఆవరణలో గౌడ సంఘం ఆధ్వర్యంలో పాపన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం అల్లాజీ గౌడ్ మాట్లాడుతూ.. పీడిత వర్గపోరాటయోధుడు, గొల్కొండ కోటపై బహుజన జెండాను ఎగురవేసిన మహోన్నతుడు పాపన్న గౌడ్ అన్నారు. ఆయన విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేసి ప్రభుత్వం అధికారికంగా వర్ధంతి, జయంతులను నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో తాలూక ఉపాధ్యక్షుడు గంగా రవి, పట్టణ అధ్యక్షుడు గజ్జె వెంకటయ్య గౌడ్, యువజన అధ్యక్షుడు గుంద్రాతి నరేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి గజ్జె రాఘవేందర్ గౌడ్, నాయకులు అల్లాజీ, నర్సింహా, శివ, వెంకటేష్, అంజి, సాయి, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మిక మహాసభను జయప్రదం చేయాలి : అందే అశోక్



**అక్షరగళం చేర్యాల ప్రతినిధి ::** భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరి ష్కారం కోసం ఈనెల 3వ తేదీన సిద్దిపేట పట్టణంలోని శ్రామిక భవన్ లో జరిగే జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని టీ.ఎస్ బిల్డింగ్ అండ్ కన్స్ ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె అశోక్ పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని కొమురవేల్లి, ఐనాపూర్, రాంసాగర్ గ్రామాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. అనంతరం కొమురవెల్లి మండల కేంద్రంలో జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. భవన నిర్మాణ గుర్తింపు కార్డు కలిగిన ప్రతీ కార్మికుల పిల్లల వివాహానికి ప్రస్తుతం ఇస్తున్న రూ.30 వేలు కాకుండా కళ్యాణలక్ష్మి మాదిరిగా రూ. ఒక లక్ష ఇవ్వాలని డిమాండ్ చేశారు. సహజ మరణానికి రూ 5 లక్షల వరకు ఇవ్వాలన్నారు. కార్మికులకు శాపంగా మారిన తంబు విధానాన్ని రద్దుచేసి, సాంకేతిక లోపాలను సరిచేయాలని, తెలంగాణలోని 33 జిల్లాల్లో నిర్మాణ రంగంలో పనిచేస్తున్న లక్షలాదిమంది నిర్మాణ కార్మికులైన తాపీ, ఇటుక, రాయి, కంకర సెంట్రింగ్ రాడ్, బెండింగ్, ప్లంబర్, ఎలక్ట్రిషన్, వడ్రంగి, కాంక్రీట్ మిక్సింగ్, పెయింటర్స్ మార్బుల్స్ తదితర పనులు చేసే లక్షలాదిమంది కార్మికులందరినీ సంక్షేమ బోర్డులో సభ్యులుగా నమోదు చేసి వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని 60 సంవత్సరాలు దాటిన ప్రతి కార్మికునికి పెన్షన్ తో పాటు అన్ని సదుపాయాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కార్మిక సంఘం జిల్లా నాయకులు కుడిక్యాల బాల్ మోహన్, జిల్లా నాయకుడు ఈరి భూమయ్య, మల్లం అంజయ్య, బియ్య బాలరాజు, కొమ్ము కనకయ్య, గజ్జల సురేందర్, కొంక ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.




## ఊరుకొండ అత్యాచార బాధితురాలికి న్యాయం చేయాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. ఆంజనేయులు

**కల్వకుర్తి, ఏప్రిల్ 02(అక్షరగళం):** ఊరుకొండ పేట అత్యాచారం ఘటన సభ్య సమాజం తలదించుకునేలా అత్యంత హేయమైన చర్య అది కూడా గుడిలో పనిచేసే వ్యక్తి ఇలాంటి ఘటనలకు పాల్పడితే వచ్చే భక్తులు భయ భ్రాంతులకు గురవుతారని ఇలాంటి సంఘటనలు గతంలో ఎన్నో జరిగినట్లుగా అనుకుంటున్నారని వారిపై కఠినమైన చర్యలు తీసుకొని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కల్వకుర్తి ఆర్డీవో కార్యాలయం డిటి గారికి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చారు. బాధితురాలికి ప్రభుత్వం ఇల్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఉపాధి కల్పించడంతోపాటు ఆమె ముగ్గురు పిల్లలను చదివించే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని కోరారు. సిపిఎం పార్టీ జిల్లా నాయకులు పులిజాల పరుశురాములు చిలుక బాల్రెడ్డి కిషోర్ (సిఐటియు) భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కెవిపిఎస్ జిల్లా నాయకుడు చంద్రయ్య తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు రాము నాయకుడు పరుశురాములు పాల్గొన్నారు.



## బి ఆర్ ఆర్ ఫౌండేషన్ చేయూత

**అక్షరగళం చేర్యాల ప్రతినిధి :**మృతురాలి కుటుంబానికి : కొమురవెల్లి మండలంలోని గౌరయపల్లి గ్రామానికి చెందిన నల్ల రామవ్వ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఆ కుటుంబాన్ని గుర్తించి మృతురాలి కుటుంబానికి BRR ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు.అనంతరం BRR ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆపదలో ఉన్న కుటుంబానికి నా వంతుగా ఆర్థిక సహాయం అందించాను. ఆపదలో ఉన్న వారికి నా వంతు సహాయకారంగా సహాయం అందించడంలో ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరయపల్లికి చెందిన నరెడ్ల రఘురెడ్డి నిల చంద్రం దొంతరబోయిన బాబు తడూరి అశోక్ మాట్ల కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలు సన్న బియ్యాన్ని వినియోగించుకోవాలి: ఉప్పల్ ఎమ్మెల్యే




**కుషాయిగూడ, ఏప్రిల్ 2, (అక్షర గళం) :**సన్న బియ్యం పథకం పేదలకు వరప్రదాయని అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు.బుధవారం కుషాయిగూడ పారిశ్రామిక వాడలోని 94 నెంబర్ రేషన్ షాపులో జిల్లా సివిల్ సప్లై అధికారిణి ఎల్. సరిత తో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సన్న బియ్యం పథకాన్ని లాంఛనంగా ప్రారంభించి మహిళలకు బియ్యం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు కార్మికులు అధికంగా నివసించే ఉప్పల్ నియోజకవర్గంలో ప్రతి ఒక్క కుటుంబం సన్నబియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల శాఖ అధికారులు టి. సంధ్య, సీనయ్య, చర్లపల్లి కాలనీల సమాఖ్య అధ్యక్షులు ఎంపల్లి పద్మా రెడ్డి, నాయకులు నేమూరి మహేష్ గౌడ్,కుషాయిగూడ పారిశ్రామిక వాడ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు యాదయ్య, విద్యాసాగర్, పనగట్ల చక్రి, గంప కృష్ణ, సారా అనిల్ ముదిరాజ్, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, సారా వినోద్ ముదిరాజ్, బివి నరసింహారెడ్డి, వివిధ కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, రేషన్ డీలర్లు, ఇతర నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తండ్రి అయినంత మాత్రాన ఉద్యోగం ఇవ్వాలా?

వ్యాపారాల్లో కోట్ల రూపాయలు సంపాదించిన తండ్రులు తమ కుమారుల చదువు అయిపోయిన వెంటనే ఆస్తులు పంచి, వ్యాపారాల్లో భాగస్వామ్యం ఇచ్చి, దర్జాగా తమ పక్క సీట్లో కుర్చోబెట్టుకుంటున్న రోజులివి. ప్రముఖ రియల్ఎస్టేజ్ వ్యాపారి, బిలియనీర్ జార్జ్ పెరెజ్ మాత్రం అందుకు భిన్నంగా తన కుమారులకు సొంత కంపెనీలో ఉద్యోగం ఇచ్చేందుకు నిరాకరించారు. తన కంపెనీలో ఉన్నత స్థానం కావాలంటే సొంతంగా ఎదగాలని సూచించి కఠిన నిబంధనలు పెట్టారు.జార్జ్ పెరెజ్ కుమారుడు జాన్ పాల్ పెరెజ్ కాలేజీ చదువు పూర్తి చేసుకొని తమ కుటుంబానికి చెందిన రియల్ ఎస్టేట్ కంపెనీ రిలేటెడ్ గ్రూప్‌లో ఉద్యోగం చేయాలనుకున్నాడు. కానీ అందుకు తన తండ్రి నిరాకరించారు. తండ్రి-కొడుకుల బంధం ఉన్నంత మాత్రాన తన 60 బిలియన్ డాలర్ల(సుమారు రూ.5 లక్షల కోట్లు) ఆస్తిని, కంపెనీ ప్రతిష్టను కుమారుడి సామర్థ్యం తెలియకుండా పణంగా పెట్టదలుచుకోలేదని జార్జ్ తెలిపారు. అందుకు బదులుగా కుమారుడి సామర్థ్యాలను నిరూపించడానికి జాన్ పాల్‌ను జార్జ్ సన్నిహిత స్నేహితుడి వద్దకు పని చేయడానికి పంపారు. దాంతో జాన్ పాల్ పెరెజ్ మియామి విశ్వవిద్యాలయం నుంచి గ్రాడ్యుయేషన్ చేసిన తరువాత కెరియర్‌లో ఎదిగేందుకు న్యూయార్క్ వెళ్లాడు.

**కనీసం ఐదేళ్ల అనుభవం**

తనతో కలిసి పని చేయాలంటే జార్జ్ తన పిల్లలందరికీ కఠినమైన నిబంధనలు విధించారు. న్యూయార్క్ రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో కనీసం ఐదు సంవత్సరాలు అనుభవం సంపాదించాలని చెప్పారు. ఒక టాప్ బిజినెస్ స్కూల్ నుంచి మాస్టర్స్ డిగ్రీ పొందాలని తెలిపారు. పిల్లలు సులువుగా తన కెరీర్ మార్గాన్ని అనుసరించకుండా ఈ విధానాన్ని రూపొందించినట్లు చెప్పారు.నచ్చని పనిచేస్తే విజయం సాధించలేరు..'నేను రియల్ ఎస్టేట్‌లో విజయం సాధించినంత మాత్రాన తమకు అభిరుచి లేనిదాన్ని ఎంచుకోవద్దని పిల్లలకు చెప్పాను. ఎందుకంటే జీవితం చాలా కఠినంగా ఉంటుంది. ప్రతిరోజూ డబ్బు సంపాదన కోసం నచ్చని పని చేస్తే విజయం సాధించలేరు. నాకు సమాజంలో ఉన్న ?ప్రతిష్టతోనే పిల్లలను మార్కెట్‌లోకి తీసుకొచ్చారని మిగతా కంపెనీ సభ్యులు భావించడం నాకు ఇష్టం లేదు' అని జార్జ్ పెరెజ్ పేర్కొన్నారు.

**చివరకు సీఈఓగా..**

తన తండ్రి స్నేహితుడు, జార్జ్ కంపెనీలో మైనారిటీ వాటాదారుగా ఉన్న స్టీఫెన్ రాస్ యాజమాన్యంలోని సంస్థలో జాన్ పాల్ విశ్లేషకుడిగా కెరియర్ ప్రారంభించాడు. తరువాత ఉన్నత విద్యను అభ్యసించి నార్త్ వెస్ట్రన్ విశ్వవిద్యాలయంలోని ప్రతిష్టాత్మక కెల్లాగ్ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ నుంచి ఎంబీఏ సంపాదించాడు. 2012 నాటికి తండ్రికి చెందిన రిలేటెడ్ గ్రూప్‌లో చేరడానికి తగినంత అనుభవం సంపాదించినట్లు భావించాడు. కానీ, అతని తండ్రి తనకు ఉన్నత పదవి మాత్రం ఇవ్వలేదు. దాంతో జాన్ పాల్ కంపెనీలో జూనియర్ స్థాయి ఉద్యోగిగా చేరారు. తండ్రి మార్గంలోనే పనిచేశాడు. జాన్ పాల్ ప్రస్తుతం తన సోదరుడు నిక్‌తో కలిసి రిలేటెడ్ గ్రూప్ సీఈఓగా బాధ్యతలు చేపట్టాడు. తండ్రి ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా ఉన్నారు. దశాబ్దానికి పైగా కంపెనీలో విభిన్న బాధ్యతాయుతమైన పదవుల్లో పనిచేసిన వీరిద్దరూ ఉన్నత పదవులు అందుకున్నట్లు జార్జ్ పెరెజ్ సౌత్ ఫ్లోరిడా బిజినెస్ జర్నల్‌కు తెలిపారు.

# టెక్ లేఆఫ్‌లు.. ఒక్క నెలలో ఎన్ని వేల కోతలో..




ప్రపంచవ్యాప్తంగా టెక్ కంపెనీల్లో ఉద్యోగుల తొలగింపుల జోరు తగ్గడం లేదు. గడిచిన మార్చి నెలలో కనీసం 21 కంపెనీలు 8,834 మంది ఉద్యోగులను తొలగించాయని రియల్ టైమ్‌లో టెక్ లేఆఫ్‌లను ట్రాక్ చేసే పోర్టల్ లేఆఫ్స్.ఎఫ్‌వైఐ తెలిపింది. అయితే ఫిబ్రవరితో పోలిస్తే మార్చిలో లేఆఫ్స్ కాస్త తగ్గాయి. ఈ పోర్టల్ ప్రకారం.. ఫిబ్రవరి నెలలో 46 కంపెనీలు 15,994 ఉద్యోగులను తొలగించాయి. ఇది 2025లో ఇప్పటివరకు అదే అత్యధికం.లేఆఫ్స్ కాస్త తగ్గినప్పటికీ, ప్రపంచవ్యాప్తంగా టెక్ రంగం ఎలా సమూల మార్పులకు లోనవుతోందో ఈ ధోరణి సూచిస్తుంది. మార్చిలో ఉద్యోగులను తొలగించిన కంపెనీల పేర్లలో హ్యూలెట్ ప్యాకర్డ్ ఎంటర్‌ప్రైజ్, నార్త్‌వోల్ట్, బ్లాక్, ఓలా ఎలక్ట్రిక్, నియాంటిక్ వంటివి ప్రముఖంగా ఉన్నాయి. అన్ని రకాల పరిశ్రమలు, ప్రాంతాలు, ఉద్యోగ స్థాయిల్లో ఉద్యోగాల కోతలు పెరిగాయి.

**ఓలాలో ఉద్యోగాల కోత**

బెంగళూరుకు చెందిన ఎలక్ట్రిక్ వాహన దిగ్గజం ఓలా 1,000 మందికి పైగా ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులను తొలగించాలని యోచిస్తున్నట్లు మార్చి నెల ప్రారంభంలో వార్తలు వచ్చాయి. పెరుగుతున్న నష్టాలను నియంత్రించుకునే ప్రయత్నంలో భాగంగా కంపెనీ ఈ తొలగింపులను చేపట్టినట్లు తెలుస్తోంది. ప్రొక్యూర్మెంట్, కస్టమర్ రిలేషన్స్, ఫుల్‌ఫిల్మెంట్, ఛార్జింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి పలు విభాగాలపై ఈ ఉద్యోగాల కోత ప్రభావం చూపతోంది. ఐదు నెలల వ్యవధిలో కంపెనీలో ఉద్యోగుల తొలగింపు ఇది రెండోసారి కావడం గమనార్హం. 2024 నవంబర్‌లో ఓలా సుమారు 500 మంది ఉద్యోగులకు పింక్ స్లిప్ ఇచ్చింది.

భారీ తొలగింపులు ఈ కంపెనీల్లోనే..

మార్చిలో హ్యూలెట్ ప్యాకర్డ్ ఎంటర్‌ప్రైజెస్ 2,500 మంది ఉద్యోగులను తొలగించే ప్రణాళికలను ప్రకటించింది. సర్వర్ వ్యాపారంలో క్షీణిస్తున్న లాభాలను భర్తీ చేసుకోవడానికి తొలగింపులను అమలు చేస్తున్నట్లు ఈ టెక్ దిగ్గజం ప్రకటించింది. మార్చి 6న ట్రేడింగ్ లో కంపెనీ షేరు 19 శాతం క్షీణించింది. ఉద్యోగుల తొలగింపుతో కూడిన వ్యయ తగ్గింపు కార్యక్రమాన్ని వచ్చే 18 నెలల్లో అమలు చేస్తామని, ఇది 2027 ఆర్థిక సంవత్సరం నాటికి స్థూల పొదుపులో 350 మిలియన్ డాలర్లకు దారితీస్తుందని కంపెనీ తెలిపింది. 2024 అక్టోబర్ నాటికి కంపెనీ వార్షిక నివేదిక ప్రకారం ఇందులో 61,000 మంది ఉద్యోగులు ఉన్నారు.

సగానికి పైగా ఉద్యోగుల తొలగింపు

స్వీడిష్ బ్యాటరీ తయారీ సంస్థ నార్త్‌వోల్ట్ దివాలా పిటిషన్ దాఖలు చేసిన తర్వాత సగానికి పైగా ఉద్యోగులను తొలగించినట్లు తెలుస్తోంది. స్వీడన్ లో ఉన్న 4,500 మంది ఉద్యోగుల్లో 2,800 మందిని తొలగించింది. ప్రస్తుతానికి 1,200 మంది ఉద్యోగులను కంపెనీ కొనసాగించనుంది.మరోవైపు, ట్విటర్ మాజీ సీఈఓ జాక్ డోర్సీకి చెందిన ఫిన్‌టెక్ సంస్థ బ్లాక్ 931 మంది ఉద్యోగులను తొలగించింది. పనితీరు ఆధారిత పునర్నిర్మాణమే ప్రధాన కారణమని కంపెనీ పేర్కొంది. టిక్‌టాక్ మాతృసంస్థ బైట్‌డాన్స్ విస్తృత పునర్నిర్మాణ ప్రయత్నాల్లో భాగంగా తన డబ్లిన్ కార్యాలయం నుండి 300 ఉద్యోగాలను తగ్గించింది.





## ముగిసిన పరీక్షలు.. సెంటర్ల వద్ద విద్యార్థుల సందడి

**ఆమనగల్లు, ఏప్రిల్ 02 (అక్షర గళం) :** విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే పదో తరగతి పబ్లిక్ పరీక్షలు బుధవారం ముగిశాయి. ఆఖరి రోజున కేంద్రాల వద్ద విద్యార్థులతో సెంటర్ల వద్ద సందడిగా కనిపించింది. గత నెల 21న పరీక్షలు పరీక్షలు ప్రారంభం కాగా.. మండల వ్యాప్తంగా 2 పరీక్షల కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. విద్యార్థులు ఉత్సాహంగా బయటికి వచ్చారు. కాగా, పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాలు ఈ నెల చివరివారంలో విడుదలకానున్నాయి.

# ఏడాదిలో 1.33 లక్షల కోట్ల సమీకరణ

దేశీ కార్పొరేట్లు అర్హతగల సంస్థాగత ఇన్వెస్టర్లకు షేర్ల జారీ(క్విప్) ద్వారా మార్చితో ముగిసిన గత ఆర్థిక సంవత్సరం భారీగా నిధులు సమీకరించాయి. ప్రధానంగా దేశీ స్టాక్ మార్కెట్ల దూకుడు ప్రభావంతో 2024-25లో 85 కంపెనీలు రూ.1,33,251 కోట్లు సమకూర్చుకున్నాయి. ఇది సరికొత్త రికార్డ్‌కాగా.. అంతక్రితం ఏడాది(2023-24)లో 64 కంపెనీలు క్విప్ ద్వారా అందుకున్న రూ.71,306 కోట్లతో పోలిస్తే ఇవి 87 శాతం వృద్ధికావడం గమనార్హం! ప్రైమ్ డేటాబేస్ గణాంకాల ప్రకారం ఈక్విటీ మార్కెట్ దన్నుతో కంపెనీలు బ్యాలెన్స్ షీట్‌ను పటిష్టపరచుకోవడంతోపాటు.. విస్తరణకు అవసరమైన నిధులను సమకూర్చుకున్నాయి. వెరసి గతేడాది అటు విలువలోనూ, ఇటు సంఖ్యలోనూ దేశీ కార్పొరేట్లు క్విప్ నిధులలో సరికొత్త రికార్డుకు తెరతీసినట్లు జేఎమ్ ఫైనాన్షియల్ ఈక్విటీ క్యాపిటల్ మార్కెట్స్ హెడ్ నేహా అగర్వాల్ పేర్కొన్నారు. లిస్టెడ్ కంపెనీలు, ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్‌లు వేగవంతంగా పెట్టుబడులను సమకూర్చుకునేందుకు క్విప్ మార్గాన్ని ఎంచుకుంటాయి. ప్రధానంగా సంస్థాగత ఇన్వెస్టర్లకు షేర్ల కేటాయింపుల ద్వారా నిధులు సమీకరించే సంగతి తెలిసిందే. ఇందుకు సెబీ తదితర మార్కెట్ నియంత్రణ సంస్థలకు ముందస్తుగా దరఖాస్తు చేయవలసిన అవసరంలేకపోవడంతో లిస్టెడ్ కంపెనీలు ఆసక్తి చూపుతుంటాయని విశ్లేషకులు వివరించారు. గతేడాది ప్రధానంగా ప్రభుత్వరంగ బ్యాంకులు, మెటల్స్, ఆటోమొబైల్స్, యుటిలిటీస్, రియల్ ఎస్టేట్ రంగాల కంపెనీలు అధికంగా క్విప్ చేపట్టాయి. నిధుల సమీకరణకు ఈక్విటీ ప్రధాన వనరుగా మారడంతో లిస్టెడ్ కంపెనీలు క్విప్‌నకు ఆసక్తి చూపినట్లు నిపుణులు తెలియజేశారు. తద్వారా వృద్ధి, విస్తరణ, ఇతర కంపెనీల కొనుగోళ్లు తదితరాలకు నిధులను వెచ్చించనున్నట్లు తెలియజేశారు. క్విప్ నిధుల సమీకరణలో డైవర్సిఫైడ్ దిగ్గజం వేదాంత గ్రూప్, ఫుడ్ డెలివరీ సంస్థ జొమాటో అగ్ర స్థానంలో నిలిచాయి. గత ఆర్థిక సంవత్సరంలో రెండు కంపెనీలు విడిగా రూ.8,500 కోట్లు చొప్పున సమీకరించాయి. ఈ బాటలో అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ రూ. 8,373 కోట్లు, వరుణ్ బెవరేజెస్ రూ. 7,500 కోట్లు, సంవర్ధన మదర్సన్ ఇంటర్నేషనల్ రూ. 6,438 కోట్లు, గోద్రేజ్ ప్రాప ర్టీస్ రూ. 6,000 కోట్లు, ప్రెస్టీజ్ ఎస్టేట్స్ ప్రాజెక్ట్స్ రూ. 5,000 కోట్లు చొప్పున అందుకున్నాయి. గతేడాది క్విప్ ద్వారా పీఎస్‌యూ బ్యాంకులు పీఎన్‌బీ, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, యుకో, ఐఓబీ, సెంట్రల్ బ్యాంక్, పంజాబ్ అండ్ సింద్ బ్యాంక్ సైతం ఉమ్మడిగా రూ.14,000 కోట్లకు పైగా సమీరించాయి. అంతేకాకుండా జేఎస్‌డబ్ల్యూ ఎనర్జీ, బ్రూక్‌ఫీల్డ్ ఇండియా రీట్, టొరెంట్ పవర్, భారత్ ఫోర్జ్ సైతం



## మైక్ సెట్ బహుకరణ

**:అక్షరగళం చేర్యాల ప్రతినిధి :** చేర్యాల ZPHS పెద్దమ్మగడ్డ స్కూల్ SSC 1991- 1992 పూర్వ విద్యార్థుల తరపున ఒక "అహుజా మైక్ సెట్ మరియు ఉదయం "ప్రార్థన కోసం డ్రమ్స్‌గజ్జలు "ఇవ్వడం జరిగింది. ఇప్పుడు చదువుకుంటున్న విద్యార్థులను ఉద్దేశించి విద్యార్థులు భవిష్యత్తులో మంచిగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు. పూర్వ విద్యార్థులు అందరూ కూడా తమకు తోచినంత పేద విద్యార్థులు చదువుకున్నటువంటి ఉన్నత పాఠశాలలకు మరియు ప్రాథమిక పాఠశాలలకు ఇతోదీ కంగా సహకరించడం వల్ల విద్యార్థులకు సర్వతో ముఖాభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో తాటికొండ పంచాక్షరి వంగర వేణుగోపాల్ వీరబత్తిని రమేష్ బురగో తిరుపతి గౌడ్ ఇప్పకాయల భాస్కర్ కాసుల రవి కొంగరి శ్రీధర్ పుట్టరాజు దొంతి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు




## నేడు కడ్తాల్ రానున్న హరీష్ రావు

**ఆమనగల్లు, ఏప్రిల్ 02 (అక్షర గళం) :** కడ్తాల మండల కేంద్రంలో ఈనెల 3 గురువారం ఉదయం 10 గంటలకు మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు పర్యటించడం జరుగుతుందని బుధవారం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా తెలిపారు. చరికొండ గ్రామపంచాయతీ పరిధిలోని బోయిన గుట్ట తండాలో జాతిపిత మహాత్మా గాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి హరీష్ రావు హాజరవుతున్నారని ఆయన తెలిపారు. అదేవిధంగా ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గుప్తా లు రానున్నట్లు తెలిపారు. విగ్రహాల ఆవిష్కరణ అనంతరం బహిరంగ సభ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి నియోజకవర్గం లోని ఏడు మండలాల నుంచి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, అభిమానులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని గంప వెంకటేష్ గుప్తా కోరారు. ఆయన వెంట రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు జోగు వీరయ్య, మాజీ సర్పంచ్ లాల్కోట భరతమ్మ నరసింహ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ, సోషల్ మీడియా కన్వీనర్ శివ తదితరులు ఉన్నారు.

## రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తు చేసుకోండి



**ఆమనగల్లు, ఏప్రిల్ 02 (అక్షర గళం) :**రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి యువత దర ఖాస్తులు చేసుకోవాలని మున్సిపల్ శంకర్ నాయక్ తెలిపారు. ఏడాదికి రూ.1.50లక్షల ఆదాయం లోపు ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ, ఈడబ్ల్యూఎస్ కేటగిరిలకు చెందిన వారు ఈనెల 14లోపు ఆన్ లైన్ లో దరఖాస్తులు సమర్పించాలన్నారు. రేషన్ కార్డు ఉన్న వారు ఆదాయం సర్టిఫికెట్ సమర్పించాల్సిన అవసరం లేదని, రేషన్ కార్డు లేని వారు ఆదాయం సర్టిఫికెట్ సమర్పించాలన్నారు. దరఖాస్తుదారులు వ్యవసాయేతర పథకాలకు 21ఏళ్ల నుంచి 55 ఏళ్లలోపు వయస్సు ఉండాలని, వ్యవసాయానికి సంబంధించిన పథకానికి 21ఏళ్ల నుంచి 60ఏళ్ల వయస్సు ఉండాలన్నారు. రూ.50వేల లోపు రుణానికి వందశాతం రాయితీ, రూ.1లక్షలోపు రుణానికి 90శాతం రాయితీ, పదిశాతం బ్యాంకు రుణం, రూ.1లక్ష నుంచి రూ. 2 లక్షలలోపు రుణానికి 80శాతం రాయితీ 20శాతం బ్యాంక్ రుణం, అదే విధంగా రూ.2లక్షలనుంచి రూ.4లక్షల రుణానికి 70శాతం రాయితీ 30శాతం రుణం బ్యాంక్ ద్వారా అందించనున్నట్లు తెలిపారు. ఆసక్తిగల యువతీ, యువకులు ఎంబీఎంఎంఎస్ వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని కొత్తగా దరఖాస్తు చేసుకునే వారితోపాపటు ఇప్పటివరకు దరఖాస్తు చేసుకున్న వారు ఆన్ లైన్ దరఖాస్తును డాక్యుమెంట్లతో మున్సిపాలిటీ కార్యాలయంలో సమర్పించాలన్నారు.



## కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నేతలు

**ఆమనగల్లు, ఏప్రిల్ 02 (అక్షర గళం) :** ఆమనగల్లు మండల పరిధిలోని మాలేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు జల్ల విజేందర్ నానమ్మ జల్ల లక్ష్మమ్మ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న టీపీసీసీ సభ్యుడు అయిల్లా శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి బుధవారం దశదినకర్మలో పాల్గొన్నారు. లక్ష్మమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఆమె కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పరామర్శించిన వారిలో మాజీ సర్పంచ్ వేణుగోపాల్, మండల ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కృష్ణ నాయక్, అధ్యక్షుడు జగన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం నాయకులు దేవరశెట్టి మహేష్, బొబ్బిలి, నందు, రమేష్ తిరుపతి ఉన్నారు.



## మెట్రో ప్రయాణికులకు గుడ్‌న్యూస్

### సమయాన్ని పొడిగించిన యాజమాన్యం

**హైదరాబాద్:** హైదరాబాద్ నగరవాసులకు మెట్రో సేవలు ఎంతో కీలకంగా మారాయి. ఎందుకంటే నగరంలో ఏ ప్రదేశానికి వెళ్లాలన్నా ట్రాఫిక్ సమస్య వల్ల చాలా సమయం పడుతుంది. అదే మెట్రోలో వెళితే.. నిమిషాల్లో వెళ్లవచ్చు. అందుకే చాలామంది మెట్రోలోనే ప్రయాణాలు సాగిస్తున్నారు. ఈ క్రమంలో మెట్రో సేవల సమయాన్ని పొడిగించాలని ఎప్పటి నుంచే డిమాండ్ చేస్తున్నారు. మన భాగ్యనగరంలో తక్కువ కాలంలోనే పాపులర్‌గా మారిన మెట్రో రైలు సర్వీసులు విషయంలోనూ అనేక మంది ప్రయాణికులు రాత్రి 12 గంటల వరకు సేవలు సేవలు అందుబాటులో ఉండాలని కోరుతున్నారు. ఎట్టకేలకు అది నెరవేరింది. ప్యాసింజర్లకు అదిరిపోయే గుడ్‌న్యూస్ చెప్పింది హైదరాబాద్ మెట్రో. మెట్రో రైల్ సమయం పొడిగించారు. పెరుగుతున్న ప్రయాణికుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని మెట్రో రైల్ సమయాన్ని పొడిగించారు హైదరాబాద్ మెట్రో అధికారులు. మారిన టైమింగ్స్ ప్రకారం.. ఇక మీదట సోమవారం నుంచి శుక్రవారం వరకు.. ఆయా టెర్మినల్ స్టేషన్స్ నుంచి ఉదయం 6 గంటలకు మొదటి మెట్రో రైలు ప్రారంభం అవుతుంది. అప్పటి నుంచి రాత్రి 11 గంటల 45 నిమిషాల దాకా రైళ్లు రాకపోకలు సాగిస్తాయి. శనివారం నాడు ఆయా టెర్మినల్ మెట్రో స్టేషన్ నుంచి ఉదయం 6 గంటలకు తొలి మెట్రో స్టార్ట్ అవుతుంది. రాత్రి 11 గంటల వరకు రైళ్ల సేవలు అందుబాటులో ఉంటాయి. ఇక నుంచి ఆదివారం నాడు ఉదయం 7 గంటలకు ఆయా టెర్మినల్ స్టేషన్ నుంచి ఫస్ట్ మెట్రో రైలు మొదలవుతుంది. సండే కూడా రాత్రి 11 గంటల వరకే రైళ్ల రాకపోకలు ఉంటాయి.

# కాంగ్రెస్ తీరుమార్చుకోవాలి

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పయనం అగమ్యగోచరంగా ఉంది. ముఖ్యంగా ఎపిలో కాంగ్రెస్ చుక్కాని లేని నావలా తయారయ్యింది. అక్కడ ఎవరు వచ్చినా ఆ పార్టీ బతికి బట్టకట్టడం కష్టం. గత ఎన్నికలకు ముందు షర్మిల పగ్గాలు చేపట్టినా పెద్దగా లాభం లేకుండా పోయింది. చివరకు ఆమె కూడా గెలవలేదు. వైఎస్ వారసత్వాన్ని అందిపుచ్చుకోవడంలో జగన్ సఫలమైనా..పాలనలో విఫలం అయ్యారు. స్వార్థపూరిత రాజకీయాలు జగన్ పతనాన్ని శాసించాయి. ఇప్పుడు షర్మిల పోరాటం వల్ల జగన్‌కు నష్టం జరిగిందే తప్ప కాంగ్రెస్‌కు లబ్ది చేకూరలేదు. తెలంగాణలో బిజెపికి దక్కాల్సిన అధికారం అనూహ్యంగా కాంగ్రెస్‌కు దక్కింది. రేవంత్ రెడ్డి సిఎం అయ్యాక చేస్తున్న కార్యక్రమాలు కొంతమేరే ఫలితం ఇచ్చినా, సమర్థ నేతగా రుజువు చేసుకోలేక పోతున్నారు. బహునాయకత్వం, ప్రతిదానికీ హైకామండ్ ముందు మోకరిల్లాల్సి రావడం వంటి కారణాల వల్ల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్లో పలచనవుతోంది. మంత్రులతంతా ఎవరికివారు యమునా తీరే అన్నట్లుగా ఉంటున్నారు. తమ శాఖల పరిధిలోని కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేయలేక పోతున్నారు. దేవాయదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖకు ఈ రెండు శాఖల్లో ఏం జరుగుతుందో తెలియడం లేదు. అడవుల పెంపకం లేదు. కోతులు గ్రామాలను పట్టిపీడిస్తున్నా పట్టించుకోవడం లేదు. దేవాలయ భూముల చెరను విడిపించలేకపోతున్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాటలకే పరిమితం అయ్యారు. ఎక్కడా రోడ్ల అభివృద్ధి జరగడం లేదు. రాజధాని హైదరాబాద్ అంతర్గత రోడ్లు ఏడాది దాటినా అభివృద్ధిక నోచలేదు. గ్రామాల్లో నిధులు విడుదల కాకపోవడంతో పనులు పడకేశాయి. ఇలా ఒక్కోమంత్రి తీరు ఒక్కోలా ఉంది. శాఖల్లో పనులు సక్రమంగా సాగడం లేదు. కాంగ్రెస్ అధికారంలో ఉంటే ప్రజలను పట్టించుకోదు.. ప్రతిపక్షంలో ఉంటే విపక్షంగా గట్టి పాత్ర నిర్వహించదు. అధికారం కోసం వెంపర్లాడడం తప్ప అణగిమణిగి ఉండాలన్న ఆకాంక్ష కానరాదు. పార్టీని బలోపేతం చేయడం కోసం ఎవరూ పాటుపడరు. పాటుపడేందుకు ఎవరైనా ముందుకు వస్తే కాళ్లు లాగేస్తుంటారు. అధికారం వస్తే పదవుల కోసం పాకులాడుతారు. అధికారం లేకుంటే కీచులాటతో పార్టీని భ్రష్టు పట్టిస్తుంటారు. మొత్తంగా కాంగ్రెస్‌లో ఒకరిపై ఒకరికి విశ్వాసం ఉండదు. నాయకత్వాన్ని సహించే లక్షణం లేదు. నాయకుడు ఎవరైనా కాళ్ళల్లో కట్టెలు పెట్టడం అలవాటు. అలా పార్టీకిచేటు జరుగుతున్నా పట్టించుకోరు. తాజాగా తెలంగాణ కాంగ్రెస్‌లో ఇదే ధోరణి కనిపిస్తోంది. బిఆర్‌ఎస్, బిజెపిలు చేస్తున్న విమర్శలను సమర్థంగా తిప్పికొట్టలేక పోతున్నారు. హైదరాబాద్ భూముల విషయంలో వీరి వాదన పేలవంగా ఉంది. నిజానికి భూమిని కోర్టులో పోరాడి దక్కించుకుంటే దానిని రక్షించాలి తప్ప అమ్మరాదు. సన్నబియ్యం, పెన్షన్ల పేరుతో దుబారా చేసే బదులు దుబారాకు కళ్లెం వేయాలి.ప్రస్తుత కాంగ్రెస్ నేతలు ఎవరికి వారే అధికార కూటమిని ఏర్పాటు చేసుకుంటున్నారు. ఇది నిజంగా ఆత్మహత్య సదృశ్యమే. ఇలా జాతీయ స్థాయిలోనూ కనిపిస్తాయి. అధికారంలో ఉంటే కళ్లు నెత్తికెక్కుతాయి. పార్టీలో ఎవరైనా పెత్తనం చెలాయిస్తారని భావిస్తే అలాంటి వారిని అసలు చేరకుండా అడ్డుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తుంటారు. పార్టీపరంగా రాజకీయ సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్దంగా ఉంటారే తప్ప పరిష్కారనికి ముందుకు రారు. జాతీయస్థాయిలో అయినా.. రాష్ట్రస్థాయిలో అయినా ఇదే పరిస్థితి ఉంటుంది. తాజాగా తెలంగాణలో జరుగుతున్న పరిస్థితులు కూడా ఇందుకు భిన్నం కాదు. రేవంత సిఎంగా ముందుకు నడుస్తున్న వేళ..పటిష్ట నిర్ణయాలపై చర్చించడం లేదు. సమస్యలను చర్చించి పరిష్కరించే చర్యలు కానరావడం లేదు. ఉమ్మడిగా



పినచేయడం లేదు. కేవలం రేవంత్ మాత్రమే అందరినీ కలుపుకుని పోయేలా ఉంటున్నారు. పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కూడా పెద్దగా పార్టీని గాడిలో పెట్టే ప్రయత్నాలు చేయడం లేదు. పార్టీ పరువు పోయినా, ఉన్న వారు బయటకు పోతున్నా.. ఉన్నవారు మాత్రం బింకాన్ని వదలకుండా తమకోసం పోరాడుతారు. తెలంగాణలోని పలువురు కాంగ్రెస్ నేతలకు కూడా ఈ జాడ్యం పట్టుకుంది. పార్టీలో వ్యతిరేకంగా పనిచేయడం పట్ల కాంగ్రెస్ అధిష్ఠానం సీరియస్‌గా పరిగణించి..రేవంత్ రెడ్డికి పూర్తి అధికారం ఇచ్చి నడిపించడం లేదు. ఎందుకంటే రాజకీయాలు చేయడం అక్కడే మొదల వుతోంది. అధిష్టానం కర్నాటక, తెలంగాణలను పిండేస్తోందని ఆరోపణలు ఉన్నాయి. హైదరాబాద్ భూముల అమ్మకం వెనకా ఒత్తిళ్లు ఉన్నాయని అంటున్నారు. కేంద్రంలో బీజేపీ బలహీన పడితే, ఆ పరిస్థితి ఒక్క కాంగ్రెస్ పార్టీకి మాత్రమే లాభిస్తుంది. కొన్ని రాష్ట్రాలలో మాత్రమే బీజేపీ, కాంగ్రెస్ ఎదురెదురు నిలిచి ఉన్నాయి. ఈ రాష్ట్రాలలో బీజేపీ బలహీన పడితే కాంగ్రెస్ కొంత లబ్ది పొందవచ్చు. బీజేపీ ఎంత బలహీనపడినా, కాంగ్రెస్ పూర్వ వైభవాన్ని సంతరించుకోవడం అనుమానమే. అనేక రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలు బీజేపీకి, కాంగ్రెస్÷–కు సవాలుగా ఉన్నాయి. తమ రాష్ట్రాలలో బీజేపీని, కాంగ్రెస్‌ను ఓడించిన ప్రాంతీయ పార్టీలు బలంగా ఉన్నాయి. ఈ క్రమంలో అధికారంలో కొనసాగుతున్న తెలంగాణ కాంగ్రెస్ గత బిఆర్‌ఎస్ పాలనకు భిన్నంగా నడుచుకోవాలి. మాటలు, పదేపదే విమర్శలు కట్టిపెట్టి ప్రజల కోం అంతా కలసి పనిచేయాలి. హైదరాబాద్ భూముల వివాదాన్ని పక్కన పెట్టాలి. వాటిని అమ్మాలన్న ఆలోచనను పక్కకు పెట్టాలి. అందుకు ప్రత్యమ్నాయంగా ఉచిత పథకాలకు కోతలు పెట్టాలి. అప్పుడే పార్టీకి ఆదరణ పెరుగుతుంది. పార్టీని, ప్రభుత్వాన్ని ఇలాగే కొనసాగిస్తే కాంగ్రెస్ గత చరిత్ర పునరావృతం కాగలదు.



## ఉద్రిక్తంగా హెచ్‌సీయూ ప్రాంతాలు

### విద్యార్థులను చితకబాదిన పోలీసులు

హైదరాబాద్: హెచ్‌సీయూ భూములను కాపాడుకోవడం కోసం రేవంత్ రెడ్డి సర్కార్‌పై హెచ్‌సీయూ విద్యార్థులు పోరుబాట కొనసాగిస్తూనే ఉన్నారు. జీవ వైవిధ్యాన్ని కాపాడాలంటూ నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇక బుధవారం ఉదయమే హెచ్‌సీయూ క్యాంపస్‌ను వేలాది మంది పోలీసులు చుట్టుముట్టారు. క్యాంపస్ చుట్టూ బారికేడ్లు ఏర్పాటు చేశారు. యూనివర్సిటీ లోపలికి బయటి వ్యక్తులను రానివ్వకుండా, విద్యార్థులను బయటకు రానివ్వకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బుధవారం ఉదయం హెచ్‌సీయూ క్యాంపస్‌లో ప్రొఫెసర్లు, విద్యార్థులు నిరసన చేపట్టారు. ఈ క్రమంలో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ప్రొఫెసర్లు, విద్యార్థులపై పోలీసులు లాఠీలు ఝుళిపించారు. దొరికిన విద్యార్థులను దొరికినట్లు లాఠీలతో చితకబాదారు. పోలీసుల తీరుపై ప్రొఫెసర్లు విద్యార్థులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రేవంత్ సర్కార్‌కు వ్యతిరేకంగా నినదిస్తూ, పోలీస్ జులుం నశించాలని నినాదాలు చేశారు. దీంతో హెచ్‌సీయూ క్యాంపస్‌లో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది.

# తెలుగు రాష్ట్రాల్లో ఎండల తీవ్ర

### క్రమంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

**హైదరాబాద్:** వారంరోజులుగా ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతూనే ఉన్నాయి. అక్కడక్కడా వాతావరణంలో మార్పులు కనిపిస్తున్నా ఇప్పటికే అనేక చోట్ల గరిష్ట ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు చేరువగా ఉంటోంది. వాతావరణశాఖ హెచ్చరికలు మరింత భయపెడు తున్నాయి. ఏపీ, తెలంగాణలో సూర్యుడి విశ్వరూపంతో పలు ప్రాంతాలకు హెచ్చరికలు జారీ చేశారు. ఉష్ణోగ్రతలు మరింత పెరుగు తాయని ఐఎండీ అంచనా వేసింది. మరి ఏప్రిల్ మొదటి రోజునే ఇలా ఉంటే మున్ముందు పరిస్థితి ఎలాగుంటుందన్న ఆందోళన కలుగుతోంది. ఇదే ఇప్పుడు తీవ్ర భయాందోళనలు రేపుతోంది. ఎందుకంటే ఏప్రిల్, మే రెండు నెలలు తీవ్రంగా ఉండనున్నాయి. తెలుగు రాష్ట్రాలకు వాతావరణశాఖ డేంజర్ వార్నింగ్ ఇచ్చింది. రోజు రోజుకీ తెలుగు రాష్ట్రాల్లో భానుడు భగభగ మండిపోతున్నాడు. ఉదయం ఏడు గంటలకే చెంప చెళ్లుమనిపిస్తూ 8 గంటలకల్లా చుక్కలు చూపిస్తున్నాడు. సెగలు కక్కుతోన్న సూరీడు, పది గంటలకు నడినెత్తిన మంట పెట్టినట్టు పొగలు సెగలు రేపుతున్నాడు. వారం రోజులుగా ఏపీ, తెలంగాణలో ఎక్కడచూసినా ఇదే పరిస్థితి. పలు ప్రాంతాల్లో ఉదయం 11గంటలకే రోడ్లు నిర్మానుష్యంగా మారుతున్నా యంటే సూర్యుడి విశ్వరూపం అర్థంచేసుకోవచ్చు. పైగా రాబోయే మూడు రోజుల్లో ఎండలు మరింత తీవ్రంగా ఉంటాయంటూ వాతావరణశాఖ హెచ్చరించింది. అప్రమత్తంగా ఉండాలంటూ అలర్ట్ జారీ చేసింది. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో మధ్యాహ్నం ఇళ్ల నుంచి బయటికి రావడానికి జంకుతున్నారు. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలకు తోడు, వడగాల్పులు కూడా ఊహించని స్థాయిలో ఉంటుందని వాతావరణశాఖ హెచ్చరిస్తోంది. ఏప్రిల్ సెకండ్ వీక్ తర్వాత నిప్పుల కుంపటేనని హెచ్చరిస్తోంది. రాత్రుళ్లు సైతం గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. కూలర్లు, ఎసిల మోతలు వినిపిస్తున్నాయి. సాధారణం కంటే 2,3 డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వేసవి ప్రారంభంలోనే ఇలా ఉంటే ఇక రానున్న రోజుల్లో పరిస్థితి ఎలా ఉంటుందో అని ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. రాత్రిపూట కూడా ఉక్కపోతతో జనం అల్లాడుతున్నారు. ఇరు రాష్ట్రాల్లో వడగాల్పులు ప్రభావం ఉంటుందని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని



వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల, జగిత్యాల, నిజామాబాద్, సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబ్ నగర్, నారాయణపేట, వనపర్తి, జోగులాంబ గద్వాల, నాగర్ కర్నూల్ జిల్లాల్లో క్రమంగా ఉష్ణోగ్రతల పెరుగుదల కనినిస్తోంది. తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. మంచినీరు ఎల్లప్పుడూ వెంట ఉంచుకోవాలని.. ఎక్కువగా కొబ్బరి నీళ్లు, మజ్జిగ, ఓఆర్ఎస్ వంటివి తాగాలని చెబుతున్నారు. డీహైడ్రేషన్ సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని పేర్కొంటున్నారు.

## అడవులో వణ్య ప్రాణాలు ఘోష వినపడటం లేదా..?

### హెచ్‌సీయూ ఘటన ఫలితం రేవంత్ అనుభవిస్తాడు

### రేవంత్‌ను జైలులో పెడితే కానీ.. రాష్ట్రం ప్రశాంతంగా ఉండదు : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



హైదరాబాద్: ఎంతమంది మేధావులు, విద్యావంతులు హెచ్చరిస్తున్నా హెచ్‌సీయూ భూములను లాక్కుకుంటున్నారని.. ఇది ఫలితం రేవంత్‌రెడ్డి తప్పక అనుభవిస్తాడని ఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. హెచ్‌సీయూ బయో డైవర్సిటీ పార్క్ విధ్వంసం, భూముల కుంభకోణంలో కాంగ్రెస్ గుంట నక్కల ముఠాపై వెంటనే సుమోటోగా కింది కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972లోని సెక్షన్ 29, అటవీ సంరక్షణ చట్టం 1980లోని సెక్షన్ 2, తెలంగాణ వాల్టా చట్టం 2002లోని సెక్షన్ 35 కింద కేసులు నమోదు చేయాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, అతనికి సహకరిస్తున్న మంత్రులందరిని వెంటనే అరెస్టు చేసి జైలుకు పంపాలి. అప్పుడే తెలంగాణ సురక్షితంగా ఉంటుంది అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు. ఊర్లలో ఎడ్ల బండి మీద ఇల్లు కట్టడానికి వాగు నుండి తట్ట ఇసుకను తీసుకపోతే ఆ బండిని సీజ్ చేసి స్టేషన్‌లో పెట్టే పోలీసులు, రెవెన్యూ అధికారులకు.. అడవిలో వన్యప్రాణుల ఘోష వినిపించడం లేదా..? బుల్డోజర్లు కనిపించడం లేదా? అని ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. అటవీ శాఖా మంత్రి కొండా సురేఖ ఎక్కడ? విద్యార్థులను కిరాయి ఉద్యమకారులన్న రెవెన్యూ మంత్రి పొంగులేటి రియల్ దందాలపై ఉన్నతస్థాయి విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

# ఔదార్యంలో రతన్ టాటా టాప్

### ఆస్తిని అందరికి పంచిన తీరు అభినందనీయం

### వీలునామాలో ప్రకటించిన తీరుపై సర్వత్రా చర్చ

న్యూఢిల్లీ: భారత దేశం ఉన్నంత కాలం రతన్ టాటా పేరు చిరస్మరణీయంగా ఉంటుంది. అంతటి సేవా గుణానికి ప్రతీక ఆయన అని వేరుగా చెప్పనక్కరలేదు. బతికుండగానే దేశం కోసం ఎన్నో త్యాగాలను చేశారు. ఎంతో సేవ చేశారు. దేశం పారిశ్రామికంగా వృద్ధి చెందేందుకు అనేక చర్యలు తీసుకున్న పారిశ్రామికవేత్తగా పేరు గడించారు. గతేడాది చనిపోయిన రతన్ టాటా ఔదార్యం మరోసారి వెల్లడైంది. తన వీలునామాలో రూ. 3800 కోట్ల ఆస్తిని దాతృత్వానికి ఇచ్చారు. ఆస్తుల్లో సింహభాగాన్ని ఛారిటీలకు కేటాయించారు. మిగిలిన దానిని కుటుంబ సభ్యులు, స్నేహితులు, ఉద్యోగులు, జంతువుకు చెందేలా వీలునామా రాశారు. రతన్ టాటాకు రూ. 10 వేల కోట్ల ఆస్తులు ఉండగా, రూ. 3800 కోట్లను దానధర్మాలకే వినియోగించారు. రతన్ టాటా గతేడాది అక్టోబర్ 9 మరణించారు. ఆయన వీలునామా తాజాగా వెలుగులోకి వచ్చింది. తన ఆస్తిలో చాలా ఎక్కువ భాగాన్ని రతన్ టాటా ఎండోమెంట్ ఫౌండేషన్, రతన్ టాటా ఎండోమెంట్ ట్రస్ట్‌లకు కేటాయించారు. షేర్లు, ఇతర పెట్టుబడులు, ఆస్తులు దాతృత్వానికే చెందుతాయని వీలునామాలో పేర్కొన్నారు. బ్యాంకుల్లో ఫిక్స్డ్ డిపాజిట్లు–, స్టాక్స్ మొత్తం రూ. 800 కోట్లలో మూడోవంతును తన సవతి తల్లి కుమార్తెలైన షరీన్ జేజీబాయి, డియాన్నా జేజీబాయికి రాశారు. రూ. 800 కోట్లలో మూడో వంతును టాటా మాజీ ఉద్యోగి, అత్యంత ఆప్తుడైన మోహిని ఎం దత్తాకు ఇచ్చారు.తన ప్రాణ స్నేహితుడైన మోహ్లీ మిస్త్రీక్రి అలీబాగ్‌లో ఇంటిని, మూడు తుపాకులను ఇచ్చారు. తన పెంపుడు జంతువుల కోసం ఆయన రూ. 12 లక్షలు కేటాయించారు. తన వద్ద ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్‌గా పనిచేసిన శంతను నాయుడికి ఇచ్చిన ఎడ్యుకేషన్ లోన్‌ని మాఫీ చేశారు. పొరుగింటి వ్యక్తి జేక్ మాలైట్ కు ఇచ్చిన వడ్డీ లేని రుణాన్ని మాఫీ చేశారు. ఇదిలా ఉంటే తన వద్ద పనిచేసని వంటవాడిని కూడా రతన్ టాటా మరిచిపోలేదు. తనకు ఎప్పటి నుంచో వండిపెడుతున్న కుక్ రజన్ షాకు రూ. 1 కోటి ఇచ్చాడు. ఇంటి పనులు చేసే సుబ్బయ్యకు రూ. 66 లక్షలు, సెక్రటరీ డెల్నాజ్‌కి రూ. 10 లక్షలు ఇవ్వాలని వీలునామాలో పేర్కొన్నాడు. ఇప్పుడా వీలునామపై సర్వత్రా చర్చించుకుంటున్నారు. ఆయన ఔదార్యాన్ని శ్లాఘిస్తున్నారు.



# ఆంధ్రలో బర్డ్‌ఫ్లూ మరణం

పల్నాడు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తొలి బర్డ్ ఫ్లూ మరణం సంభవించింది. పల్నాడు జిల్లా నరసరావుపేటకి చెందిన రెండేళ్ల చిన్నారి బర్డ్ ఫ్లూ వైరస్ తో మృతి చెందింది. పచ్చి కోడి మాంసం తినడం వల్ల బర్డ్ ఫ్లూ సోకి మరణించిందని ఎయిమ్స్ వైద్యులు ధృవీకరించారు. గత నెల 4వ తేదీన జ్వరం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులతో మంగళగిరి ఎయిమ్స్‌లో చిన్నారిని జాయిన్ చేశారు. చిన్నారి మృతి చెందినట్లు డాక్టర్లు ప్రకటించారు. అయితే, చికిత్స అందించే సమయంలో చిన్నారి గొంతు, ముక్కు నుంచి స్వాబ్ శాంపిల్స్ సేకరించి పరీక్షలకు పంపించారు. నివేదిక అనుమానంగా రావడంతో పూణేలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ ల్యాబ్ కు శాంపిల్స్ పంపారు వైద్యులు. అయితే, చిన్నారికి హెచ్5 ఎన్1 వైరస్ గా నిర్ధారణ అయింది. బర్డ్ ఫ్లూ మృతిగా తేలడంతో వైద్యారోగ్య శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. బర్డ్ ఫ్లూ తో మృతి చెందిన చిన్నారి కుటుంబ సభ్యుల నుంచి శ్వాబ్ శాంపిల్స్ డాక్టర్లు సేకరించారు. ముందు జాగ్రత్తగా మరిన్ని వైద్య పరీక్షల కోసం శాంపిల్స్ తీసుకున్నారు. శ్వాబ్ శాంపిల్స్ ను ఎయిమ్స్, పూణే వైరాలజీ ల్యాబ్ కు అధికారులు పంపనున్నారు. చుట్టుపక్కల ఎవరూ జ్వరంతో బాధపడడం లేదని గుర్తించారు. చిన్నారి కుటు–ంబం నివాసం ఉండే ఇంటికి కిలోమీటరు దూరంలో మాంసం దుకాణం నిర్వహిస్తున్నట్లు– వైద్యాధికారులు గుర్తించారు. కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మార్చ్ 4న పాపకి జ్వరం రావడంతో నరసరావుపేట ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించాం.. పరిస్థితి విషమంగా ఉండటంతో మంగళగిరి ఎయిమ్స్ లో జాయిన్ చేశారు.. 10 రోజుల చికిత్స తర్వాత పాప చనిపోవడం జరిగింది.. వైద్యులకు అనుమానం వచ్చి పూణే ల్యాబ్ కి రక్త నమూనాలు పంపించారు. నిన్న వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఇంటికి వచ్చి మీ పాప బర్డ్ ఫ్లూ వ్యాధితో చనిపోయింది అని చిన్నారి పెద్దనాన్న చెప్పారు.



## దీపికలా త్వరగా పూర్తి చేసేయాలి.. లేదంటే!

సాధారణంగా హీరోయిన్లు.. కెరీర్ ఫామ్ లో ఉన్నప్పుడు పెళ్లి-పిల్లల విషయంలో కాస్త ప్లానింగ్ తోనే ఉంటారు. కియారా అద్వానీ కూడా బహుశా ప్లానింగ్ తోనే ఉండొచ్చు. కాకపోతే ఇప్పుడు ఆమె ప్రెగ్నెన్సీ ఆ మూవీ టీమ్ కి కొత్త టెన్షన్ తెచ్చిపెట్టింది. ఇంతకీ ఏంటా సంగతి?హీరోయిన్ కియారా అద్వాణీ.. రెండు రోజుల క్రితం తన ప్రెగ్నెన్సీ విషయాన్ని ప్రకటించింది. ఇది జరిగి రోజైన కాలేదు అప్పుడే షూటింగ్ కి కూడా హాజరైంది. ప్రస్తుతం ఈమె చేతిలో రెండు సినిమాలున్నాయి. వాటిలో 'వార్ 2'లో ఒకటి. ఇదివరకే ఈమె పార్ట్ షూటింగ్ అంతా పూర్తయినట్లు తెలుస్తోంది. మరోవైపు కేజీఎఫ్ ఫేమ్ యష్ కొత్త సినిమా 'టాక్సిక్'లోనూ ఈమెనే హీరోయిన్. తాజాగా కియారా అద్వాణీ ప్రెగ్నెంట్ అని బయటపెట్టడంతో మూవీ టీమ్ కి టెన్షన్ పట్టుకుంది. ఎందుకంటే ఈమెకు బేబీ బంప్ కనిపించేలోపు కియారా పార్ట్ షూటింగ్ అంతా పూర్తి చేసుకోవాలి. లేదంటే తర్వాత సినిమా లేట్ అయ్యే అవకాశముంది. దీంతో ఈ ఒకటి రెండు నెలల్లో 'టాక్సిక్'లో కియారా పార్ట్ పూర్తవుతుంది. తర్వాత మిగిలిన పనులన్నీ చేసుకుంటారని తెలుస్తోంది. గతంలో 'కల్కి' షూటింగ్ జరుగుతున్నటైంలో దీపికా పదుకొణెకి కూడా ప్రెగ్నెన్సీతోనే షూటింగ్ అంతా పూర్తి చేసింది. తర్వాత ప్రమోషన్లలో మాత్రం కనిపించడం కుదరలేదు. దీపికలా ప్లానింగ్ తో చేసేసుకుంటే కియారాకి ఇబ్బందేం ఉండకపోవచ్చు. లేదంటే మాత్రం 'టాక్సిక్'కి తిప్పలు తప్పవు.



# మైసూర్ టూ ఢిల్లీ.. పార్లమెంట్‌లో కీలక సన్నివేశాలు!

గేమ్ ఛేంజర్ తర్వాత గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నటిస్తోన్న చిత్రం ఆర్సీ16. ఈ మూవీకి ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సనా దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. కొద్ది రోజుల క్రితమే సెట్‌లోని ఫోటోలను కూడా సోషల్ మీడియా వేదికగా షేర్ చేశారు చెర్రీ. తన కూతురు క్లీంకారతో ఉన్న ఫోటోలను పంచుకున్నారు. ప్రస్తుతం ఆర్సీ16 మూవీ షూటింగ్ షెడ్యూల్ మైసూరులో జరుగుతోన్న సంగతి తెలిసిందే. మైసూరు షెడ్యూల్‌లో రామ్ చరణ్‌పై కీలక సన్నివేశాలు చిత్రీకరించారు. ఈ షెడ్యూల్ దాదాపుగా ముగిసినట్లు తెలుస్తోంది. ఆ తర్వాత రామ్ చరణ్ మూవీ టీమ్ ఢిల్లీకి షిఫ్ట్ అవుతున్నట్లు సమాచారం. ఢిల్లీలోని పార్లమెంట్‌లో మరిన్ని కీలక సన్నివేశాలు చిత్రీకరించనున్నట్లు టాక్ వినిపిస్తోంది. అంతేకాకుడా జామా మసీదు ప్రాంతంలోనూ షూట్ చేయనున్నారని టాక్. షూటింగ్ అనుమతులకు సంబంధించిన ప్రక్రియ ఇప్పటికే పూర్తయినట్లు తెలుస్తోంది. పార్లమెంట్‌లో చిత్రీకరణ ప్రారంభమయ్యే అవకాశమున్నట్లు తెలుస్తోంది.

## త్రివిక్రమ్‌పై మరోసారి సంచలన ఆరోపణలు చేసిన పూనమ్ కౌర్



నటి పూనం కౌర్ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. తెలుగులో చేసింది కొన్ని సినిమాలే అయినా ఈ పంజాబీ బ్యూటీకి తెలుగులో మంచి గుర్తింపు ఉంది అని చెప్పవచ్చు. అయితే ఈ భామ ఈ మధ్య వరుసగా దర్శకుడు త్రివిక్రమ్‌ని విమర్శిస్తూ పోస్ట్‌లు పెడుతున్న విషయం తెలిసిందే. త్రివిక్రమ్ ఎలాంటి వాడో, ఆయన చెడు స్వభావం ఎంటో నాకు తెలుసు. ఇతరుల జీవితాలను త్రివిక్రమ్ నాశనం చేస్తారు. అంటూ అప్పట్లో సంచలన వ్యాఖ్యలు చేసింది. ఇదిలావుంటే తాజాగా పోసాని కృష్ణ మురళి అరెస్ట్‌పై పూనం కౌర్ స్పందిస్తూ.. ఈ విషయంలో కూడా త్రివిక్రమ్‌ను లాగి మరోసారి అతడిపై ఆరోపణలు చేసింది.సోషల్ మీడియా వేదికగా పూనం స్పందిస్తూ.. పోసాని కృష్ణ మురళి చేసిన మరో తప్పు త్రివిక్రమ్ శ్రీనివాస్‌ను ఇండస్ట్రీలోకి తీసుకురావడం అంటూ కామెంట్ చేసింది. దీంతో ఈ కామెంట్ ప్రస్తుతం వైరల్‌గా మారింది. పూనమ్ కౌర్ గతంలోనూ త్రివిక్రమ్‌పై పలు సందర్భాల్లో ఆరోపణలు చేసింది. ఆమె తన కెరీర్‌లో ఎదుర్కొన్న ఇబ్బందులకు త్రివిక్రమ్ కారణమని, మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ కి ఫిర్యాదు చేసినా సమస్య పరిష్కారం కాలేదని గతంలో పేర్కొంది.

## గోప్యంగా ఉంచమని అమ్మ చెప్పింది

'మనిషికి మానసిక ఆరోగ్యం చాలా ముఖ్యం. మానసికంగా బలంగా లేకపోతే.. శారీరకంగా కూడా బలహీనపడే అవకాశం ఉంటుంది. మెదడు నుంచి శరీరానికి పాజిటీవ్ సిగ్నల్స్ వెళ్లాలి కానీ.. నెగెటివ్ సిగ్నల్స్ వెళ్లకూడదు. అలా జరిగితే ప్రమాదంలో పడతాం.' అంటూ చెప్పుకొచ్చింది బాలీవుడ్ భామ దీపికా పదుకొణె. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో కొన్నేళ్ల క్రితం మానసికంగా తాను ఎదుర్కొన్న సమస్యల్ని ఆమె గుర్తుచేసుకున్నది.



## ఓటీటీ ప్రాజెక్ట్‌కు ఓకే చెప్పిన హైదరి

బాలీవుడ్‌లో 'జబ్ వియ్ మెట్, రాక్‌స్టార్, హైవే, లవ్ ఆజ్ కల్' వంటి సక్సెస్‌ఫుల్ చిత్రాలకు దర్శకత్వం వహించారు ఇంతియాజ్ అలీ. తాజాగా ఈ దర్శకుడు 'ఓ సాథీ రే' అనే వెబ్ సిరీస్‌తో అసోసియేట్ అయ్యారు. కానీ దర్శకుడిగా కాదు. రైటర్, షో రన్నర్‌గా చేస్తున్నారు. ఈ సిరీస్‌కు అరిఫ్ అలీ దర్శకత్వం వహిస్తున్నారు. లవ్, హ్యూమన్ ఎమోషన్స్ ప్రధానాంశాలుగా ఉన్న ఈ సిరీస్‌లో అదితి రావ్ హైదరీ  అర్జున్ రాంపాల్, అవినాష్ తివారీ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. "ఈ రోజుల్లో అప్పటి వింటేజ్ లవ్ ఫీల్‌ని ఈ సిరీస్‌తో వీక్షకులు అనుభూతి చెందుతారు" అని మేకర్స్ పేర్కొన్నారు. త్వరలోనే ఈ సిరీస్ నెట్‌ఫ్లిక్స్ ఓటీటీలో స్ట్రీమింగ్ కానుంది.  హీరో సిద్ధార్థ్‌ను పెళ్లి చేసుకున్న తర్వాత అదితిరావు ఒప్పుకున్న మొదటి ప్రాజెక్ట్ ఇదే! ప్రస్తుతం అదితి.. ఓ సాథిరే సిరీస్‌తో పాటు హీరామండి 2 వెబ్ సిరీస్, లయనెన్స్ అనే హాలీవుడ్ సినిమా చేస్తోంది. అదితిరావు- సిద్ధార్థ్ 2024లో పెళ్లి చేసుకున్నారు. ఇద్దరికీ ఇది రెండో పెళ్లి కావడం గమనార్హం.



## దైవం వైపు నాస్తికుడి ప్రయాణం

శ్రీకాళహస్తి స్థలపురాణం ఆధారంగా మంచు విష్ణు టైటిల్ రోల్‌ని పోషిస్తున్న చిత్రం 'కన్నప్ప'. ముఖేష్ కుమార్ సింగ్ దర్శకుడు. ఈ చిత్రంలో మోహన్‌లాల్, మోహన్‌బాబు, అక్షయ్‌కుమార్, ప్రభాస్, కాజల్ అగర్వాల్ వంటి అగ్ర తారలు ముఖ్య పాత్రల్ని పోషించారు. ఏప్రిల్ 25న ప్రేక్షకుల ముందుకురానుంది. శనివారం టీజర్‌ను విడుదల చేశారు. నాస్తికుడైన కన్నప్ప పరమ శివభక్తుడిగా మారే సంఘటనల నేపథ్యంలో టీజర్ ఆసక్తికరంగా మొదలైంది.



PUBLISHED BY G.KALPANA AND PRINTED AT YAGNA PRINTERS AND PUBLICATIONS, H.NO 18-105/4, OPP HANUMANPET, MALKAJGIRI(M)MEDCHAL- 500047, MEDCHAL MALKAJGIRI DISTRICT,TELANGANA PUBLISHED FROM H.NO02-66/254, MALLAREDDY NAGAR PHASE 1, GAJULARAMARAM, QUTHBULLAPUR, MEDCHAL-500055, DISTRICT MALKAJGIRI ,TELANGANA, EDITOR : G.DAYAKAR REDDY , RNI :TELTEL/2022/83927, PHONE NUMBER 9908293393,040- 45046154